**Sugar Free**
**Fitearly**
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

**Sugar Free**
**Fitearly**
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 210 విశాఖపట్నం, 02 జూన్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రైతులకు మళ్ళీ ఆర్థిక సహాయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ. 7,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 52,30,939 మంది రైతన్నలకు రూ3,923.21 కోట్ల రైతుభరోసా- పిఎం కిసాన్ సాయం చేసే కార్యక్రమాన్ని గురువారం ఉదయం ముఖ్యమంత్రి కర్నూల్ జిల్లా, పత్తికొండ గ్రామంలో లాంచనంగా ప్రారంభించగా విశాఖ జిల్లాలో భీమిలి నియోజకవర్గం , పద్మనాభం మండలం , పాండ్రంగి గ్రామంలో జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా వైఎస్సార్ రైతు భరోసా -పిఎం కిసాన్ నిధులు సకాలంలో రైతులకు అందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొదటి విడతగా ఈరోజు విశాఖ జిల్లాలో 27,955 మంది రైతు కుటుంబాలకు రైతు భరోసా- పిఎం కిసాన్ పథకం కింద మొత్తం రూ.20.97 కోట్లు లబ్ది కలుగుతుందని పేర్కొన్నారు. మార్చి -ఏప్రిల్ 2023 అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీ కింద 125 మంది రైతులకు రూ.3.26 లక్షలు రాయితీ విడుదల జరిగినట్లు తెలిపారు. ఇంకా ఎవరికైనా రైతు భరోసా నిధులు అందనట్లయితే స్థానిక

(మిగతా 2లో)



## ప్రపంచ స్థాయిలో విశాఖకు గుర్తింపు : మేయర్



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో విశాఖ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెస్తారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె గాజువాక జోన్ పరిధిలోని 79, 87, 88 వార్డుల పరిధిలోని అగనంపూడి, వడ్లపూడి లోని సిద్దార్థనగర్, యాదవ్ జగ్గరాజుపేట తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు సుమారు రూ.112.08 లక్షలతో స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, ఆయా వార్డుల కార్పొరేటర్లు

(మిగతా 2లో)

## మొరాయిస్తున్న సర్వర్

### రిజిస్ట్రేషన్లకు తీవ్ర జాప్యం



**ఎలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రోజు బుధవారం సర్వర్ పనిచేయక సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మూడో సేవలు నిలిచిపోయాయి. వరుసగా సేవలు నిలిచిపోవడం గురువారం నుంచి మార్కెట్ విలువలు పెరగడంతో పెద్ద సంఖ్యలో క్రయవిక్రయదారులు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 7 గంటలకే దస్తావేజు లేఖర్లను సంప్రదించి రిజిస్ట్రేషన్లకు సిద్ధం చేశారు. ఒక్కసారిగా విక్రయదారులు పోటెత్తడంతో కార్యాలయం అంతా రద్దీగా మారింది. ఈ కార్యాలయానికి వెళ్లే రోడ్డంతా వాహనాలతో నిండిపోయింది. దూరప్రాంతాల నుంచి కూడా కార్యాలయానికి వచ్చారు. ధరల పెంపుతో అదనపు భారం పడకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి పోటీపడ్డారు.

(మిగతా 2లో)

## అక్రమ ఆయుధాలను అప్పగించండి : మణిపూర్ తీవ్ర వాదులకు అమిత్ షా హెచ్చరిక

దాదాపు నెల రోజులుగా రెండు వర్గాల మధ్య ఘర్షణలు, అల్లర్లతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అట్టుడికిపోతోంది. గొడవలు సద్దుమణిగాయని భావించే లోపు.. గత ఆదివారం మళ్లీ పరిస్థితి అదుపుతప్పింది. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. మణిపూర్ వెళ్లారు. గత సోమవారం రాత్రి నుంచి ఆయన అక్కడే మకాం వేశారు.

ఆయుధాలను అక్రమంగా తమ వద్ద ఉంచుకున్న ఉన్న వాళ్లు వెంటనే తమకు అప్పగించాలని అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మణిపూర్‌లో చెలరేగిన ఘర్షణలను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి



నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందని వెల్లడించారు. ఈ హింసకు సంబంధించిన ఆరు కేసులను కేంద్ర సంస్థ సీబీఐ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. దాదాపు నెలరోజులుగా మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ఘర్షణల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నానని చెప్పారు.

"మూడు రోజులుగా నేను ఇంఫాల్, మోరె, చురాచాంద్‌పుర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించాను. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడాను. మణిపూర్ గవర్నర్ నేతృత్వంలో పీస్ కమిటీని ఏర్పాటు చేశాం. ఈ ఘటనల వెనుక ఉన్న కుట్రలను గుర్తించేందుకు ఉన్నతస్థాయి సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాం. ఈ దర్యాప్తు పూర్తి తటస్థంగా ఉంటుందని హామీ ఇస్తున్నా" అని వివరించారు.

మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షల పరిహారాన్ని

(మిగతా 2లో)

## చంద్రబాబు మేనిఫెస్టో పై జగన్ సంచలన వ్యాఖ్యలు!

ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన టీడీపీ మహానాడు సందర్భంగా చంద్రబాబు వచ్చే ఎన్నికల మేనిఫెస్టో ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేనిఫెస్టో పై ఇప్పటికే వైసీపీ నేతలు నిప్పులు చెరుగుతున్నారు. ఏపీలో జగన్ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కాపీ కొట్టి చంద్రబాబు తన మేనిఫెస్టో ప్రకటించారని ఎద్దేవా చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లా పత్తికొండలో సీఎం జగన్.. చంద్రబాబు మేనిఫెస్టో పై హాట్ కామెంట్స్ చేశారు. రైతు భరోసా నిధుల విడుల కార్యక్రమంలో పాల్గొన్న జగన్... చంద్రబాబు పై తీవ్ర విమర్శలు చేశారు. టీడీపీ పైనా మహానాడులో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో పైనా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

వైసీపీ మేనిఫెస్టో తన పాదయాత్రలో ప్రజల కష్టాల నడుమ పుట్టిందని జగన్ వ్యాఖ్యానించారు. పేదవాడి గుండె చప్పుడు నుంచి వైసీపీ మేనిఫెస్టో పుట్టిందని తెలిపారు. మన మట్టి నుంచి మన మేనిఫెస్టో పుట్టిందని జగన్ భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు.



ఇక చంద్రబాబు మేనిఫెస్టో ఏపీ లో పుట్టలేదన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో కర్ణాటక లో పుట్టిందని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో రెండు పార్టీల మేనిఫెస్టోతో చంద్రబాబు బిస్మిల్లా బాత్ వండేశాడన్నారు. అన్ని పార్టీల పథకాలు కాపీ చేసేసి మేనిఫెస్టో తీసుకొచ్చాడన్నారు. మన పథకాలను కాపీ కొట్టేసి పులిహోర కలిపేశాడని జగన్ ఎద్దేవా చేశారు. ప్రజల్ని మళ్లీ మోసం చేద్దామని ఎత్తులు వేస్తున్నాడంటూ ధ్వజమెత్తారు.

వైయస్సార్ కాంగ్రెస్ బీజేపీ పథకాలన్నీ కాపీ చేశారని జగన్ మండిపడ్డారు. చివరికి చంద్రబాబు జీవితమే కాపీ మోసమని నిప్పులు చెరిగారు.

(మిగతా 2లో)

## పెద్దాసుపత్రిలో నిలిచిన శస్త్ర చికిత్సలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కింగ్ జార్జి ఆసుపత్రి (కేజీహెచ్) కార్డియో థొరాసిక్ విభాగంలో గుండె శస్త్రచికిత్సలు (ఆపరేషన్లు) నిలిచిపోయాయి. రెండున్నర నెలల నుంచి ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ ఊపిరితిత్తులు, థొరాసిక్‌కు సంబంధించిన తేలికపాటి చికిత్సలు మాత్రమే చేస్తున్నారు. నిపుణులైన ఇద్దరు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ చిన్న పరికరం లేకపోవడంతో కీలక శస్త్రచికిత్సలు చేయలేకపోతున్నారు. దీంతో పేద రోగులు ప్రాణాలను కాపాడుకోవడానికి కార్పొరేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. రూ.లక్షలు అప్పు చేసి చికిత్స పొందుతున్నారు.



కేజీహెచ్‌లో గత కొన్నేళ్ల నుంచి క్రమం తప్పకుండా బైపాస్, ఓపెన్ హార్ట్ సర్జరీలు చేసేవారు. నెలకు 15 నుంచి 20 మంది ఆయా చికిత్సలు జరిగేవి. శస్త్రచికిత్స వైద్య నిపుణులు ఉండడంతోపాటు, ఆపరేషన్లకు అవసరమైన యంత్రాలు, పరికరాలు, అనువైన థియేటరు, ఆపరేషన్ తర్వాత రోగి కోలుకోవడానికి అవసరమైన ఐసీయూ విభాగం అందుబాటులో ఉన్నాయి. దీంతో గుండె శస్త్రచికిత్సలను నిరంతరాయంగా చేసేవారు. రెండున్నర నెలల క్రితం కీలకమైన హార్ట్‌లంగ్ వైద్య పరికరం మరమ్మతులకు గురైంది. రూ. 20లక్షల విలువ చేసే ఈ యంత్రం గుండె శస్త్రచికిత్సలో కీలక పాత్ర పోషిస్తుంది.

**ఏమిటీ హార్ట్ లంగ్ యంత్రం..**

ఓపెన్ హార్ట్ సర్జరీ చేసే సమయంలో గుండె పనిచేయదు. ప్రత్యామ్నాయంగా హార్ట్‌లంగ్ యంత్రం ద్వారా శరీరానికి అవసరమైన ఆక్సిజన్‌తో కూడిన రక్తం సరఫరా అయ్యేలా చేస్తారు. అంటే గుండె, ఊపిరితిత్తులు చేయాల్సిన పని ఈ వైద్య పరికరం చేస్తుంది. దీన్నే కార్డియో పల్మనరీ బైపాస్ పంప్ అని కూడా పిలుస్తారు. ఆరేడేళ్ల కిందట కొనుగోలు చేసిన యంత్రాన్నే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. సరైన నిర్వహణ లేకపోవడం, యంత్రం చెడిపోయిన వెంటనే మరమ్మతులు చేసే టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడంతో పునరుద్ధరణకు నోచుకోలేదు. అలాగని కొత్త యంత్రం కొనుగోలు చేసే ప్రతిపాదన కూడా చేయలేదు.

ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ మల్లికార్జున

(మిగతా 2లో)

## ఏపీలో కులాల పోరు లేదు, కేవలం వర్గపోరే-విజయ సాయిరెడ్డి



ఏపీలో సీఎం జగన్ ఈ మధ్య పదే పదే క్లాస్ వార్ గురించి ప్రస్తావిస్తున్నారు. రాష్ట్రంలో పేదలకూ, ధనిక వర్గాలకూ మధ్య పోరు జరుగుతోందంటూ వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా కులాల పోరు నడిచే ఏపీ వంటి రాష్ట్రంలో ఇప్పుడు క్లాస్ వార్ మొదలైందంటూ వైసీపీ సర్కార్ మొదలుపెట్టిన చర్చపై రాష్ట్రంలో ఓటర్లు కూడా చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ వార్ పై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా స్పందించారు. ఏపీలో ఇప్పుడు జరుగుతున్నది కులాల మధ్య పోరు కాదని, ఇది ధనిక, పేద

(మిగతా 2లో)



## కన్నూరులో నిలిచి ఉన్న ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలో మంటలు



**కన్నూర్:** కేరళలోని కన్నూర్ రైల్వేస్టేషన్‌లో నిలిచి ఉన్న అలప్పుళ - కన్నూర్ ఎగ్జిక్యూటివ్ ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలో మంటలు చెలరేగాయి. గురువారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. అయితే, అప్పటికే ప్రయాణికులంతా దిగిపోవడంతో ప్రమాదం తప్పింది. ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని రైల్వే సిబ్బంది తెలిపారు. ఆ మంటల్లో బోగీ పూర్తిగా దగ్ధమైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ బోగీని రైలు నుంచి వేరు చేశారు.

అలాగే దగ్గర్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. వాటిని బట్టి ఒక గుర్తు తెలియని వ్యక్తి రైల్లోకి వెళ్లిన తర్వాత మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది. అయితే ఇది ఉద్దేశపూర్వక ఘటనా..? కాదా..? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఏప్రిల్ 2వ తేదీన కూడా ఈ తరహా ఘటన జరిగింది. అప్పట్లో అది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.

ఆ రోజు రాత్రి పది గంటల సమయంలో అలప్పుళ - కన్నూర్ ఎగ్జిక్యూటివ్ ఎక్స్‌ప్రెస్ రైలు కోజికోడ్ నగరాన్ని దాటి కోరపుళ రైల్వే వంతెన వద్దకు చేరుకోగానే ఓ వ్యక్తి తన తోటి ప్రయాణికుడిపై పెట్రోల్ చల్లి నిప్పంటించాడు. చూస్తుండగానే ఆ మంటలు ఇతరులకు అంటుకున్నాయి. దీంతో అప్రమత్తమైన ప్రయాణికులు ఎమర్జెన్సీ చైన్ లాగి రైలును నిలిపివేశారు. నాటి ఘటనలో ఒక చిన్నారితో సహా ముగ్గురు మరణించారు. వారి మృతదేహాలు కొద్దిదూరంలో ట్రాక్‌పై కనిపించాయి. మంటల నుంచి తప్పించుకునే వెళ్లిపోయే క్రమంలో వారు రైలుకు దూరంగా పడిపోయారని అప్పట్లో పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఆ ప్రమాదంలో తొమ్మిది మంది గాయపడ్డారు. ప్రస్తుతం ఆ కేసులో దర్యాప్తు జరుగుతోంది.

# విశాఖలో అంతర్జాతీయ ఆర్గానిక్ మహోత్సవ్

## జూన్ 2 నుంచి మూడు రోజుల పాటు నిర్వహణ



**అమరావతి/నెల్లూరు:** విశాఖ వేదికగా 'అంతర్జాతీయ సేంద్రియ మహోత్సవ్ -20231 జూన్ 2వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జరుగనుంది. ఏపీ వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థలు సంయుక్తంగా విశాఖ బీచ్ రోడ్డు లోని గాదిరాజు ప్యాలెస్ లో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ను రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్ నెల్లూరులోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవ సాయం చేస్తున్న రైతులను ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, వినియోగ దారులను ఒక వేదికపైకి తీసుకురావాలన్న సత్సం కల్పంతో దేశంలోనే తొలిసారి ఈ మహోత్సవ్ నిర్వహిస్తున్నారు. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, రైతులు, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు, మిల్లెట్ ఉత్పత్తిదారులు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి కొనుగోలు దారులు పెద్ద ఎత్తున ఈ ఉత్సవంలో పాల్గొననున్నారు.

ఈ మహోత్సవ్లో ఆర్గానిక్ ఉత్పత్తుల ప్రదర్శన కోసం ప్రత్యేకంగా 123 స్టాల్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా రూ.100 కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు జరుగుతాయని అం చనా వేస్తున్నారు. మూడు రోజుల పాటు ప్రత్యేకం గా ఆర్గానిక్ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తున్నారు. రెడ్డి 50 వేల మందికిపైగా సందర్శిస్తారని అంచనా. వేస్తున్నారు. సెమినార్లు, వర్క్ షాప్ లు కూడా నిర్వహించనున్నారు. సాగర తీరంలో తొలిసారి నిర్వహిస్తోన్న అంతర్జాతీయ ఆర్గానిక్ సదస్సును విజయవంతం చేయాలని మంత్రి కాకాణి ఈ సం దర్భంగా పిలుపు నిచ్చారు. బ్రోచర్ విడుదల కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ సీనియర్ థిమాటిక్ లీడ్ ప్రభాకర్, ఇంటర్నేషనల్ కాంపి టెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐ సీసీఓఏ) ప్రతినిధులు జయదీపయ్, అనిత పాల్గొన్నారు.

**పంచాంగం**

శుక్రవారం 02-06-2022
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
జ్యేష్ఠ మాసం

తిథి : శు. త్రయోదశి ఉ. 10.42
నక్షత్రం : స్వాతి ఉ. 05.44
వర్జ్యం : ఉ. 11.15 ల 12.49

## 15 కిలోల గంజాయిని సీజ్ చేసి ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీస్ అధికారులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది , ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు, బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో NDPS నందు ఒక కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేసి 15 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగినది.

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో NDPS నందు ఒక కేసు నమోదు చేసి ఒక్కరిని అరెస్టు చేసి 06.50 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగినది.

నగరంలో పలు ప్రాంతాలలో 40 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరినామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 66 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 19 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1476 కేసులు నమోదు చేశారు. ఆర్.టి.సి బస్ వయోలెషన్ కేసులు 20,ఆటో వయోలెషన్ కేసులు 177 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 396 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందో బస్త నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# కొండచరియల బీభత్సం.. చిక్కుకుపోయిన 300 మంది ప్రయాణికులు




ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తోన్నవారిక్కి మరోసారి కొండచరియలు తీవ్ర అంతరాయం కలిగించాయి. భారీగా కొండచరియలు విరిగిపడటంతో 300 మంది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. వాటి వల్ల రాష్ట్రంలోని పితోరాగఢ్ జిల్లాలోని లఖన్‌పుర్ సమీపంలోని లిపులేఖ-తవఘాట్ రహదారి 100 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ప్రయాణికుల రాకపోకల కోసం రెండు రోజుల తర్వాత ఈ రోడ్డును తెరిచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు ఈసారి భారీసంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. మంచుకొండల్లో ప్రయాణానికి అక్కడక్కడా వీరికి కొంత అసౌకర్యం కలుగుతున్నట్లు తెలుస్తోంది. నవంబరు రెండోవారం వరకూ ఈ యాత్ర ఉంటుంది.

ఈ సమయంలో కొండచరియలు విరిగిపడటం ఆందోళనకరంగా మారింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అల్మోరా, చమోలీ, చంపావత్, డేహ్రాడూన్, హరిద్వార్, గర్వాల్, నైనిటాల్, రుద్రప్రయాగ, తెహ్రీ గర్వాల్, పితోరాగఢ్, ఉద్ధమ్ సింగ్ నగర్, ఉత్తరకాశీ జల్లాల్లో తుపాన్, ఉరుములతో కూడిన వర్ష సూచనలు ఉన్నాయని పేర్కొంది. అలాగే యాత్రికులంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పోలీసులు అడ్వైజరీ జారీ చేశారు. 'అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయండి. యమునోత్రి, గంగోత్రి యాత్రకు వచ్చే ప్రయాణికులు వాతావరణ సూచన తర్వాతే తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలి. వెంట రెయిన్ కవర్, గొడుగు, వెచ్చని వస్త్రాలు ఉంచుకోవాలి'అని అందులో పేర్కొన్నారు.

## కుప్పకూలిన వాయుసేన శిక్షణ విమానం



బెంగళూరు: భారత వాయుసేనకు చెందిన ఓ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. కర్ణాటకలోని చామరాజనగర్ సమీపంలో అది కుప్పకూలింది. అయితే, ఈ ఘటనలో విమానంలోని ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. అందులో ఒక మహిళా పైలట్ ఉన్నారు. వాయుసేన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది.

'రోజువారీ శిక్షణ కార్యకలాపాల్లో భాగంగా వాయుసేనకు చెందిన 'కిరణ్' శ్రేణి విమానం.. బెంగళూరులోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి బయల్దేరింది. ఈ క్రమంలోనే చామరాజనగర్ సమీపంలోని భోగాపుర గ్రామంలో బహిరంగ ప్రదేశంలో అది కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు.. భూమిక, తేజ్‌పాల్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ ప్రమాదం వెనుక కారణాలు తెలియాల్సి ఉంది. ఈ క్రమంలోనే దీనిపై విచారణకు ఆదేశించినట్లు వాయుసేన తెలిపింది.

## 13 వ వార్డులో దోమల నివారణపై అవగాహన ర్యాలీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో మలేరియా వ్యతిరేక వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీని వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కెల్లా మాట్లాడుతూ జూన్ 1 నుండి 30 తారీకు వరకు మలేరియా వారోత్సవాలు జరుగుతాయని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా శానిటరీ ఇన్స్పెక్టర్ మంగరాజు మలేరియా సిబ్బంది సచివాలయ సిబ్బంది. వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## రైతులకు మళ్ళీ ఆర్థిక సహాయం

గ్రామ సచివాలయంలో సంప్రదించాలని అన్నారు. పాండ్రంగి లో పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి కొరకు త్వరలోనే టెండర్ పనులు చేపడతామన్నారు. అల్లూరి సీతారామరాజు మ్యూజియం పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. రైతులకు చెప్పిన సమయానికంటే ముందుగానే రైతు ఖాతాలలో డబ్బు జమ చేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కానీ నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్లను ఇంటింటికీ పంపించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చాలా వేగంగా, సులభంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఎటువంటి లంచాలు లేకుండా కుల, మత ,వర్గాలకు అతీతంగా పారదర్శకంగా పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ఇంకా అందవలసిన పథకాలను గురించి తెలుసుకుంటున్నామని అన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా బటన్ నొక్కి ముఖ్యమంత్రి నేరుగా నిధులను లబ్దిదారుల ఖాతాలలో జమ చేస్తున్నారని తెలిపారు. గతంలో ఈనం భూములు గల గ్రామాల్లో రైతులకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు లబ్ధి చేకూరలేదని, కానీ ముఖ్యమంత్రి రైతులు పట్ల ప్రేమతో ఈనం భూమి రైతులకు కూడా రైతు భరోసా నిధులు అందిస్తున్నారని వివరించారు. పంట గిట్టుబాటు ధర, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు , నాడు - నేడు స్కూల్ భవనాలు, పెన్షన్స్ , వైయస్సార్ హెల్త్ క్లినిక్స్ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.

ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం అనంతరం జిల్లాలో లబ్ధి పొందిన 27955 మంది రైతులకు రూ.20.97 కోట్ల రూపాయల మెగా చెక్కును ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు , స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ డా ఎ మల్లికార్జున రైతులకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో భీమిలి ఆర్డీవో భాస్కర్ రెడ్డి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, పాండ్రంగి సర్పంచ్ ఝాన్సీ , ఎంపిపి రాంబాబు , మండల వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది , అధిక సంఖ్యలో తరలి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయిలో విశాఖకు గుర్తింపు : మేయర్

రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్నాథం, మొల్లి ముత్యాల నాయుడులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో విశాఖ నగరానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వస్తుందని, ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు విశాఖ నగరంలో చేపట్టడం జరిగిందని, అదే విధంగా 79వ వార్డులో రూ.48.80 లక్షల వ్యయంతో బర్నింగ్ ప్లాట్ ఫామ్, 87వ వార్డ్ లోని రూ.19.98 లక్షల వ్యయంతో సీ సీ రోడ్లు, బరియల్ గ్రౌండ్, ప్రహరీ గోడ నిర్మాణం కొరకు, 88వ వార్డులో రూ.43.30 లక్షల వ్యయంతో స్మశాన వాటికలో బర్నింగ్ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసామన్నారు. విశాఖ నగరాన్ని ఒక మోడల్ నగరంగా తీర్చిదిద్దేందుకు శాసనసభ్యులు, కార్పొరేటర్లు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. సమస్యల పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జగనన్న ముందున్నారని కొనియాడారు. ఎంతోమంది అక్కా చెల్లెలను అక్కున చేర్చుకుని వారిని ఆర్థికంగా ఎదిగేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక నాయకులు ఆయా గ్రామ ప్రజల సమస్యలను, వినతపత్రాన్ని స్థానిక శాసనసభ్యుల ద్వారా మేయర్ కి అందజేశారు.

ఈ కార్యక్రమానికి జోనల్ కమిషనర్ సింహాచలం, కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ బాబు, ఉప కార్య నిర్వహక ఇంజనీర్ అప్పారావు, మాజీ కార్పొరేటర్ చొప్ప నాగరాజు, వివిధ వార్డ్ వైసిపి ఇంచార్జ్ లు మహాలక్ష్మి నాయుడు, ఆప్పికొండ మహాలక్ష్మి నాయుడు, కోమట శ్రీను, ప్రసాద్, సచివాలయం సెక్రటరీలు, వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న సర్వర్

రోజు సగటున ఇక్కడ 30 నుంచి 40 రిజిస్ట్రేషన్లు అవుతాయి. రెండు రోజులుగా సర్వర్ పనిచేయకపోవడం ఒక్కసారిగా అందరూ రావడంతో కార్యాలయంపై ఒత్తిడి పెరిగింది. సర్వర్ నెమ్మదిగా ఉండటంతో అప్‌లోడ్ చేయలేకపోయారు. వచ్చిన వారందరికీ సమాధానం చెప్పలేక కార్యాలయం సిబ్బంది ఇబ్బంది పడ్డారు. అచ్యుతాపురంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులంతా ఎలమంచిలి కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్లు చేసుకుంటారు. సరిగ్గా ధర పెరిగే ముందే సర్వర్ పనిచేయకపోవడంతో అంతా అయోమయంలో పడ్డారు. మూడు రోజులుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, రిజిస్ట్రేషన్ చేయించుకుని వెళ్లిపోదామని విమానం టికెట్లు తీసుకుని వచ్చి ఆర్థికంగా నష్టపోయామని ఆందోళన వ్యక్తంచేశారు. చాలా మంది ఇదే పనికోసం సెలవులు పెట్టుకుని వచ్చి నిరాశకు గురయ్యారు. సాయంత్రానికి సర్వర్ పనిచేస్తుందని అధికారులు చెప్పినా చాలామంది రెండు రోజుల నుంచి ఇదే చెబుతున్నారంటూ తిరుగుముఖం పట్టారు.

### అక్రమ ఆయుధాలను అప్పగించండి : మణిపూర్ తీవ్ర వాదులకు అమిత్ షా హెచ్చరిక

అందిస్తాయని అమిత్ షా తెలిపారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హోం శాఖకు చెందిన చెందిన ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తారని వెల్లడించారు. నకిలీ వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. "అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే వాటిని పోలీసులకు అప్పగించాలి. రేపటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఎవరివద్ద అయినా ఆయుధాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవు" అని చెప్పారు.

## చంద్రబాబు మేనిఫెస్టో పై జగన్ సంచలన వ్యాఖ్యలు!

బాబుకు ఒరిజినాలిటీ తెలియదన్నారు. రైతుకు చంద్రబాబు శత్రువు అని జగన్ మండిపడ్డారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు రాజమండ్రిలో ఒక డ్రామా ఆడారని.. దాని పేరే మహానాడు అంటూ సెటైర్లు వేశారు. తానే వెన్నుపోటు పొడిచి చంపేసిన మనిషిని కీర్తిస్తూ ఫొటోకు దండ వేశారంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇప్పుడు మేనిఫెస్టో పేరుతో వేషం వేస్తున్నాడు అంటూ విమర్శించారు. చంద్రబాబు సత్యం పలకడు మాట మీద నిలబడడని జగన్ మండిపడ్డారు. విలువలు విశ్వనీయత అసలే ఉండవంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. పిల్లనిచ్చిన మామ ఎన్టీ రామారావు అయినా సరే పొడుస్తాడు.. ఎన్నికల అయిపోయిన తర్వాత ప్రజలనైనా సరే పొడుస్తాడని ఎద్దేవా చేశారు. అధికారం కోసం చంద్రబాబు ఎవరినైనా పొడవడానికి ఏమాత్రం వెనకాడడు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబుకు 175 నియోజకవర్గాలలో 175 మంది అభ్యర్థులు దొరక్క పొత్తులు కోసం దిగజారుతున్నాడని ఎద్దేవా చేశారు. ఎంతకైనా దిగజారే పార్టీ టీడీపీ అని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం ఏ గడ్డయినా తినడానికి వెనకాడని వ్యక్తి చంద్రబాబు అని జగన్ ఘాటైన విమర్శలు చేశారు. చంద్రబాబుకు విలువలు విశ్వనీయత లేని పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. అక్క చెల్లెమ్మల కు పిల్లల కు యువకుల కు ఇది చేశానని చెప్పుకునేందుకు చంద్రబాబు కు ఒక్క పథకం కూడా లేదని జగన్ దుయ్యబట్టారు.

ఎన్నికలు వస్తున్నాయని చంద్రబాబు కొంగ జపం మొదలుపెట్టారంటూ జగన్ చురకలు వేశారు. వచ్చేది కురుక్షేత్ర యుద్ధమన్నారు. పెత్తందారులకు పేదలకు మధ్య యుద్ధం జరుగుతుందని తెలిపారు. తనకు ప్రజల ఆశీర్వాదాలు కావాలన్నారు.

## పెద్దాసుపత్రిలో నిలిచిన శస్త్ర చికిత్సలు

సీఎస్ఆర్ నిధులు రూ.6 కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రిలో రోగులు, సహాయకులకు పలు వసతులు కల్పించారు. హార్ట్ లంగ్ వైద్య పరికరం విషయంలో మాత్రం ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వైద్యాధికారులు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లలేదని సమాచారం. డీఎంఈకి తెలుపగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నుంచి సరైన స్పందన రాలేదు.

ఇటీవల కాలంలో పలువురు గుండె జబ్బుల బాధితులకు కేజీహెచ్‌లో యాంజియోగ్రామ్ చేస్తున్నారు. అవసరమైన వారికి స్టంట్లు కూడా వేస్తున్నారు. బైపాస్ సర్జరీ వంటి శస్త్రచికిత్సలకు మాత్రం ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాలని సిఫార్సు చేస్తున్నారు. ప్రయివేటులో ఇలాంటి చికిత్సలకు రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది. ఆర్థిక స్థోమత ఉన్నవారు, ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. ఆరోగ్యశ్రీ లేని పేదలు ప్రయివేటులో వైద్యం చేయించుకోలేక సతమతమవుతున్నారు. ఇప్పటికైనా కొత్త హార్ట్‌లంగ్ యంత్రం సమకూర్చి గుండె ఆపరేషన్లను పునరుద్ధరించాలని రోగులు కోరుతున్నారు.

### ఏపీలో కులాల పోరు లేదు, కేవలం వర్గపోరే-విజయ సాయిరెడ్డి

వర్గాల మధ్య పోరాటం అనే వాస్తవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పడం కొందరికి విస్మయం కలిగించిందని ఎంపీ విజయసాయిరెడ్డి తెలిపారు. చాలా మందికి ఇది మింగుడు పడడం లేదన్నారు. నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలోని పేదలు, దిగువ మధ్య తరగతి, ఇంకా ప్రభుత్వ సాయం, ఆసరా అవసరమైన అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా జగన్ సర్కార్ పనిచేస్తోందన్నారు.

అన్ని ఆర్థిక ఇబ్బందులనూ అధిగమించి, ఎంతో శ్రమకోర్చి సకల జనుల కల్యాణమే పరమార్థంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని సాయిరెడ్డి తెలిపారు. ఐదున్నర కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో ఏ కుటుంబమూ ఆర్థిక లేదా ఆరోగ్య సమస్యతో బాధపడకుండా చూడడానికి ప్రభుత్వమూ, పాలకపక్షమూ శతవిధాలా ప్రయత్నిస్తున్నాయన్నారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి మరీ వేలాది కోట్ల రూపాయలు ఏపీకి మంజూరు చేయించి, బడుగు బలహీనవర్గాల ఆయురారోగ్యాల కోసం ఆ ధనాన్ని రాష్ట్ర సర్కారు ఖర్చుచేస్తోందని సాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇలా సాగుతుంటే.. కులాల మధ్య కుమ్ములాటలు ఉన్నట్టు కొందరు చాలా కాలంగా చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని సాయిరెడ్డి విమర్శించారు. మూడున్నర సంవత్సరాలు ఓపిక పట్టిన ముఖ్యమంత్రి కిందటేడాది డిసెంబర్ నెలలోనే ఈ విషయంపై సూటిగా అర్థమయ్యే మాటలతో స్పష్టత ఇచ్చారని గుర్తుచేశారు. ఇక్కడ ధనికులుకు, పేదలకు మధ్య పోరు అంటే ఈ రెండు వర్గాల మధ్య హింసాత్మక భౌతిక పోరాటం కాదని, తమ సంపద మరింత పెంచుకోవడానికి సంపన్నులు అక్రమమార్గంలో పేదలను దోపిడీ చేస్తున్నప్పుడు, బడుగులు వారిని ప్రతిఘటించడం అని గ్రహించాలన్నారు. ఈ ప్రతిఘటనలో పేదల పక్షాన పాలకపక్షమైన వైసీపీ ప్రభుత్వం, కార్యకర్తలు ఉండాలనేది జగన్ ఉద్దేశమన్నారు.

## 2 వ యురేషియన్ ఎకనామిక్ ఫోరం ఫలితాలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రెండవ యురేషియన్ ఎకనామిక్ ఫోరం మే 24-25 న మాస్కోలో జరిగింది మరియు యురేషియన్ ఎకనామిక్ యూనియన్ యొక్క సభ్య మరియు పరిశీలక దేశాల భాగస్వామ్యంతో సుప్రీం యురేషియన్ ఎకనామిక్ కౌన్సిల్ సమావేశంతో కలిసి వచ్చింది. రష్యన్ ఫెడరేషన్ కు చెందిన యురేషియన్ ఎకనామిక్ యూనియన్ బాడీస్ అధ్యక్ష పదవిలో భాగంగా 2023లో ఈ కార్యక్రమాలు జరిగాయి. 'బహుళ ధ్రువ ప్రపంచంలో యురేషియన్ ఇంటిగ్రేషన్' అనేది ఫోరమ్ థీమ్. ('బహుళ ధ్రువ ప్రపంచంలో యురేషియన్ ఇంటిగ్రేషన్'.)

బిజినెస్ ప్రోగ్రామ్

ఫోరం బిజినెస్ ప్రోగ్రామ్ లో 35 సెషన్లు ఉన్నాయి. కొత్త దీర్ఘకాలిక ప్రణాళికా పత్రాల తయారీ, 2030 మరియు 2045 నాటికి ఏకీకరణపై సహకారం కోసం ప్రధాన ప్రాంతాలను నిర్వచించడం, దేశాలతో (ఇఎఇయు) ఇఎఇయు సహకారం అభివృద్ధితో సహా యురేషియన్ ఎకనామిక్ యూనియన్ లో ఏకీకరణ ప్రక్రియలకు సంబంధించిన అత్యంత సంబంధిత అంశాలపై ప్రధానంగా దృష్టి సారించారు. సీఐఎస్, కస్టమ్స్ నిబంధనలు, ఈఏఈయూలో మార్కెట్ అవకాశాలు, డిజిటల్ పరివర్తన, అంతర్జాతీయ సెటిల్మెంట్ కోసం మెకానిజమ్స్ మెరుగుపరచడం.

థీమ్ ఆధారంగా ఈవెంట్లను ఏడు గ్రూపులుగా విభజించారు. మానవ మూలధనం, సాంకేతికత మరియు సహకారం, మారుతున్న ప్రపంచంలో ఈఏఈయూ, యురేషియన్ కలెక్టివిటీ, అంతర్గత మార్కెట్లు, కస్టమ్స్, కాంపిటీషన్ మరియు స్టేట్ ప్రొక్యూర్ మెంట్ లో ఇఎఇయు సహకారం, వ్యూహాత్మక విభాగం, ఈఏఈయూ బిజినెస్ కౌన్సిల్ విభాగం, ట్రేడ్ ఈవెంట్ లు ఇందులో భాగంగా ప్రదర్శించబడ్డాయి.

విశాఖ సమాచారమ్
శుక్రవారం 02-06-2023

# "నల్ల శనగలు"

"నల్ల శనగలు".. ఇవి అందరి వంటింట్లో ఉండేవే అయినా వీటి ప్రయోజనాలు మాత్రం పెద్దగా పట్టించుకునే వారుండరు. నిజానికి నల్ల శనగలు అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయట.

వీటిని ఉడికించుకుని.. వేయించుకుని రకరకాల రుచికర ఆహార పదార్థాలను తయారు చేసుకోవచ్చు. ముఖ్యంగా రాత్రి నానబెట్టి ఉదయాన్నే తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణలు.

"నానబెట్టిన నల్ల శనగలు తినొచ్చా"

**"ప్రోటీన్, ఐరన్ అందుతాయి:"**

శాకాహారులు సాధారణంగా ప్రొటీన్ లోపంపై ఆందోళన చెందుతుంటారు. అలాంటి వారు నానబెట్టిన నల్ల శనగలు తీసుకోవడం మంచిది. అలాగే రక్తహీనత తో బాధపడుతున్న వారికి కూడా బాగా ఉపయోగపడతాయి. వీటిలో సమృద్ధిగా లభించే ఐరన్.. శరీరంలో హీమోగ్లోబిన్ స్థాయిని పెంచేందుకు సహాయపడుతుంది.

**"అరుగుదలను పెంచుతాయి" :**

నానబెట్టిన నల్ల శనగల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. శరీరంలోని హానికరమైన విష పదార్థాలను బయటకు పంపి, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల మలబద్ధకం, జీర్ణ సమస్యలు దూరమవుతాయి.

**"గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి" :**

నానబెట్టిన నల్ల శనగల్లో యాంటీఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచడంతో పాటు, రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే అవసరమైన ఖనిజాలను కలిగి ఉంటాయి. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**"బరువు తగ్గేందుకు సహాయపడతాయి" :**

యాంటీఆక్సిడెంట్లతో నిండిన, నల్ల శనగల్లో ఫైబర్ ఉంటుంది. అది మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. ఆనారోగ్యకరమైన అల్పాహారాలను అతిగా తినడం లేదా అతిగా తినకుండా నిరోధిస్తుంది.

**"కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గస్తుంది" :**

వీటిలోని కరిగే ఫైబర్ పిత్త ఆమ్లాలను బంధించడంలో సహాయపడుతుంది. దీంతో పాటు శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. నల్ల శనగల్లోని డైటరీ ఫైబర్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**"కురులను కాపాడుతుంది" :**

నల్ల శనగలు జుట్టు ఆరోగ్యానికి విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. ఇందులో ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను బలంగా ఉంచి, జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. నానబెట్టిన నల్ల చనాలను క్రమం తప్పకుండా తీసుకుంటే జుట్టు తెల్లబడటాన్ని నివారించవచ్చట.

**"శక్తికి గొప్ప మూలం" :**

ఉదయాన్నే నానబెట్టిన నల్ల శనగలను తిననడం వల్ల మీకు రోజంతా శక్తి ఉంటుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం మిమ్మల్ని బలంగా చేస్తుంది. శరీర బలహీనతను నివారిస్తుంది.

**"క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది" :**

వీటిలోని ఫైటో న్యూట్రియెంట్స్, యాంటీఆక్సిడెంట్లు రొమ్ము క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గర్భిణులకు, బాలింతలు తీసికుంటే ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది.

**"చర్మం మెరుస్తుంది" :**

ముఖం మీరు తినేదానికి ప్రతిబింబం, నానబెట్టిన నల్ల శనగలు తినడం వల్ల చర్మ సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఇది మీ చర్మాన్ని సహజంగా మెరిసేలా చేస్తాయి.

**"రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది" :**

నల్ల శనగలను నానబెట్టుకుని తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రించబడుతుంది. దీనిలోని సంక్లిష్ట పిండి పదార్థాలు జీర్ణక్రియను ఆలస్యం చేస్తాయి. వీటిలోని పిండి పదార్థాలు రక్తంలో చక్కెర శోషణను నియంత్రించడమే కాక, చక్కెర స్థాయిని తగ్గిస్తాయి. టైప్ -2 డయాబెటీస్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

# పది సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** జూన్ రెండవతేదీ నుండి నక్కపల్లి హైస్కూలు కేంద్రం గా ప్రారంభమవుతున్న పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలు కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ రాణీలలిత అన్నారు. ప్రతీరోజూ ఉదయం గం 09-30 నుండి మద్యాహ్నం గం 12-45 వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.పరీక్షా కేంద్రానికి విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకోవాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షాకేంద్రంలోకి అనుమతించే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలు తో పాటు వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో నుంచుకుని వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బుధవారం పరీక్షా సామగ్రి ని పోలీస్ స్టేషనులో భద్రపరిచామన్నారు. ఈ రోజు గురువారం పరీక్షలకు హాజరయ్యే ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ప్రతీ ఇన్విజిలేటర్ డిక్లరేషన్ సమర్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో పరీక్షా విభాగాధిపతి వై.అప్పారావు, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, గురుకుల పాఠశాల పరీక్షాధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 7 వ తేదీన గంటందొర వర్ధంతికి ఏర్పాట్లు



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పితూరి సేనాధిపతిగా వ్యవహరించిన గాం గంటన్నదొర 99వ వర్ధంతిని గొలుగొండ మండలంలోని కృష్ణాదేవిపేటలో ఉన్న గంటన్నదొర సమాధి వద్ద నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు జాతీయ అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ ఏడవ తేదీన జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన కుటుంబీకులను ఘనంగా సత్కరించనున్నట్టు వివరించారు.

# ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రధాన అర్చకులకు ఘనంగా సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గోపనపల్లి లో జరిగిన విప్రహిత బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవ వేడుక లో తెలంగాణ ప్రభుత్వం అధికారకంగా బ్రాహ్మణ సంక్షేమ వేదికకు చేసిన విజ్ఞప్తి ప్రకారం మన సభ్యులందరు దేశం లోని ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రధాన అర్చకులను అతిధులు గా పాల్గొనే విధంగా చేసి వారందరికి ఘనంగా సన్మాన సత్కార్యాలు చేయించే విధంగా కృషి చేయడం జరిగింది. అద్భుతమైన వేడుకలను సునాయాసంగా నిర్వహించడమే కాకుండా ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం లో అత్యున్నతమైన స్థాయికి చేరుతున్న బ్రాహ్మణ సంక్షేమ వేదిక కార్యవర్గ సభ్యులందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# పేదలకు నిత్యావసరాలు చీరలు పంపిణీ చేసిన బీజేపి నాయకులు

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పెదగంట్యాడ ముసలి నాయుపాలెంలో మండల అధ్యక్షులు కిలాని ముసలయ్య ఆద్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిదిగా పాల్గొని మోదీ తొమ్మిదేళ్ల సుపరిపాలన పూర్తి అయిన సందర్భంగ పేదలకు చీరలు నిత్యవసర సరకులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ ప్రదాని మోదీ తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసే విదంగా గాజువాక నియోజకవర్గంలో గల ఇరవై వార్డుల్లో నెల రోజుల పాటు ప్రచార రథం కరపత్రాల ద్వారా అందరికీ తెలుయజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కోన.చినఅప్పారావు,ములకలపల్లి ప్రకాష్,డాక్టర్ శ్రీనివాసరావు,ప్లీడర్ కరణం.కళావతి,గూటూరు శంకరరావు, దీపక్, వంశీ, లక్ష్మీ, రంజిత్‌లు పాల్గొన్నారు.

# రైతులకు గౌరవం కల్పించేలా వ్యవసాయ రంగంలో మార్పులు

## కాకినాడ ఎంపీ వంగా గీత

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** సాగును లాభసాటిగా మార్చడంతో పాటు రైతుకు గౌరవం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక విధానాలను అమలుచేస్తోందని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. వరుసగా అయిదో ఏడాది మొదటి విడత వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రైతులకు ఆర్థిక సహాయాన్ని, పెట్టుబడి రాయితీని అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం కర్నూలు జిల్లాలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లాస్థాయి కార్యక్రమం కృషిభవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్‌పర్సన్ ఎల్.ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రాంతాల రైతులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయాన్ని జమచేసే కార్యక్రమంతో పాటు ఇటీవల అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం.. కాకినాడలో ఎంపీ వంగా గీత, కలెక్టర్ డా. కృతికాశుక్లా, కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులకు వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్, ఇన్‌పుట్ సబ్సిడీ మెగాచెక్‌లను అందజేశారు. కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు అందజేశారు. అదే విధంగా కృషిభవన్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ, అనుబంధ రంగాల స్టాళ్లను సందర్శించారు.

కార్యక్రమంలో ఎంపీ వంగా గీత మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు ప్రతిదశలోనూ అండగా ఉండాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని తెలిపారు. వ్యవసాయదారులు బాగుంటే దేశం బాగుంటుందని అందుకే దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తోందని పేర్కొన్నారు. జూన్ 1నే ఖరీఫ్‌కు నీటిని విడుదల చేసిన నేపథ్యంలో రైతులు మూడు పంటలు దిశగా వెళ్లి.. వ్యవసాయ ఫలాలను పొందాలని ఎంపీ వంగా గీత సూచించారు. లాభదాయక చిరుధాన్యాల సాగుపైనా



దృష్టిసారించాలని సూచించారు.

**రైతు భరోసా-పీఎం కిసాన్ ద్వారా రూ. 131 కోట్ల లబ్ధి: కలెక్టర్ డా. కృతికా శుక్లా**

వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద జిల్లాలోని 1,74,229 మంది రైతులకు దాదాపు రూ. 131 కోట్ల మేర లబ్ధి కలుగుతోందని కలెక్టర్ డా. కృతికా శుక్లా తెలిపారు. అదే విధంగా ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల జిల్లాలో 884 హెక్టార్లలో పంట నష్టాలకు సంబంధించి మొత్తం 1,220 మంది రైతులకు రూ. 1.33 కోట్లు పరిహారం అందించడం జరుగుతోందన్నారు. ఈ-క్రాప్ డేటా ఆధారంగా పంట నష్టాలు అంచనా వేసి వాస్తవ సాగుదారులందరికీ పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని.. లబ్ధిదారుల జాబితాలను ఆర్‌బీకేల్లో ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. ఈ-క్రాప్ డేటా ఆధారంగా పంట నష్టాలు అంచనా వేసి వాస్తవ సాగుదారుంలందరికీ పరిహారం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అక్టోబర్, నవంబర్‌లోని తుపాన్లకు, భారీ వర్షాలకు పంట దొరక్కుండా ముందుగానే అంటే గతేడాది నుంచి జూన్ 1నే కాలువలకు నీరు విడుదల చేయడం జరుగుతోందన్నారు. జూన్ 1నే నీటిని విడుదల చేయడం వల్ల గతేడాది ఖరీఫ్‌కు సంబంధించి సమగ్ర సాగు నీటి ప్రణాళిక అమలుతో దాదాపు 35 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లకుండా కాపాడుకోగలిగామని వివరించారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఆర్‌బీకేల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈసారి రికార్డు స్థాయిలో మద్దతు ధరకు బోండాలు రకం ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. గ్రామస్థాయిలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు (వీఏఏ) రైతుకు ప్రతిదశలోనూ అండగా నిలుస్తున్నారని.. అదనపు ఆదాయం లభించేలా మూడో పంట వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడించారు.

**ఇది రైతు పక్షపాత ప్రభుత్వం: శాసనసభ్యులు కురసాల కన్నబాబు**

ప్రస్తుత ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమని.. వారి సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిబద్ధతతో పనిచేస్తున్నారని కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు అన్నారు. తాను వ్యవసాయ మంత్రిగా ఉన్న సమయంలో ఈ పథకాలన్నీ రూపుదిద్దుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. రైతు సంక్షేమం విషయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు సాధించారన్నారు. గతంలో మాదిరిగా రైతులు ఎక్కడకూ తిరగాల్సిన అవసరం లేదని దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ-క్రాప్, ఈ-కేవైసీ ద్వారా రైతుకు వివిధ పథకాల ఫలాలు నేరుగా అందుతున్నాయన్నారు. ఆర్‌బీకేల ద్వారా అత్యంత పారదర్శకంగా ధాన్యాన్ని సేకరిస్తూ నాలుగైదు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం సొమ్ము పడుతోందంటే ప్రభుత్వం రైతుల సంక్షేమం పట్ల ఎంత నిబద్ధతతో పనిచేస్తోందో అర్థం చేసుకోవచ్చని కురసాల కన్నబాబు అన్నారు. వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ ఉచిత పంటల బీమా, రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, వైఎస్సార్ యంత్ర సేవ తదితర పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కన్నబాబు సూచించారు.

కాకినాడ జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్‌పర్సన్ ఎల్.ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడూలేని విధంగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో వ్యవసాయ సలహా మండళ్లను ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిది అని పేర్కొన్నారు. ఈ మండళ్లు రైతులకు మంచి వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల తరఫున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్థక అధికారి డా. సూర్యప్రకాష్‌రావు, మత్స్య అధికారి పీవీ సత్యనారాయణ, జెడ్‌పీటీసీ ఎన్.రామకృష్ణ, వివిధ ప్రాంతాల రైతులు తదితరులు హాజరయ్యారు.

# పొలాలలో మట్టి మాయం

## చోద్యం చూస్తున్న అధికారులు



**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** తూర్పుగోదావరిజిల్లా బిక్కవోలు మండలం కొమరి పాలెం గ్రామంలో గల రైతులు పొలాల నుండి ఇటుకల బట్టి లుకు మట్టి వందలాది ట్రాక్టర్ లు లో అనధికారంగా తరలింపు జరుగుతుంది.అయినా అధికారులు ప్రశ్నించకుండా ఉండటం పలు అనుమానులుకు తావిస్తుంది.అయితే కొన్ని గ్రామాలు లో రైతులు తమ పొలాలు లోని మట్టిని తమ ఇంటి పునాదులుకు తోలుకొందాం అనుకుంటే వాటికి పర్మిషన్ కావాలని, వంద రూల్స్ మాట్లాడే అధికారులు, బహిరంగంగా కొమరపాలెం లో ఇటుకబట్టి లు కి ఎటువంటి పర్మిషన్ లేకుండా వందలాది ట్రాక్టర్ లతో మట్టి స్టాక్ పెట్టుకొవడం చూసిన ప్రజలు మాకు ఒక న్యాయం,బడాబాబులుకు ఒక న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు.

సామాన్యుడు, పేదప్రజలు,మధ్య తరగతి వారు, బడుగు బలహీన వర్గాలు అంటే అధికారులుకు అంత లోకువా అని ప్రజలు అధికారులు కు ప్రశ్నలు సంధిస్తున్నారు. బడాబాబులు అయితే ఎటువంటి పర్మిషన్ లేకుండా జేసీబీ లు తో, ట్రాక్టర్ లు తో ఇటుక బట్టి లు కు మట్టి తరలించకోవచ్చా..?? పేదప్రజలు అయితే మాకు పర్మిషన్ కావాలా..? అని మండలంలోని గ్రామాల ప్రజలు అధికారుల తీరుపై విస్మయం వ్యక్తం చేస్తున్నారు.పేద ప్రజలు,మధ్యతరగతి ప్రజలు కట్టుకునే గృహానికి పునాది కోసం పోలాలులో మట్టి కి పర్మిషన్ లేదు అని చెప్పే అధికారులు ఇప్పుడు ఎందుకు బడా బాబుల ఇటుక బట్టి లు ని ప్రశ్నించడం లేదని, అక్కడ బట్టీల యాజమాన్యం మేము భారీ గా ముడుపులు ఇచ్చాము అని బహిరంగా చెపుతుంటే,ఎంతటి అవినీతి జరుగుతుందో,ప్రభుత్వ ఆదాయానికి ఎంత గండిపడుతుందో తెలుస్తుంది. బట్టీల యాజమాన్యాలుకు అడుగులు కి మడుగులు ఓత్తుతూ,వారికి సలాం కొట్టి గులాం అవుతున్న అధికారులు ఎవరు అనే గుసగుసలు సైతం ప్రజలు దగ్గర నుంచి వినిపిస్తున్నాయి. గ్రామ రెవిన్యూ అధికారులు కూడా ఆ బడాబాబులు కు ఇన్ఫర్మేషన్ ఇచ్చి వారు తో కలిసి ఈ మట్టి దందా కి సహకరిస్తున్నారు అనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మండలం లోని కొన్ని గ్రామాల లో ఈ మట్టి దోపిడి పై పేద రైతులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇది ఎక్కడ న్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పుడు కైన అయినా ప్రభుత్వం ఖజానా కు గండి కొట్టి సొమ్ము లు తమ జేబులో వేసుకొంటున్న బడా బాబు లు పై, మట్టి కబ్జా దారు లు పై చర్యలు తీసుకోవాలి అని,

మండలంలో జరుగుతున్న ఈ మట్టి మాఫీయా ఆగడాలు పై అనపర్తి నియోజకవర్గం టీడీపీ రాష్ట్రఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డిపై అధికారులు కు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన వేదుళ్ళ చెరువు లో మట్టి విషయంలో గాని,రైతుల పోలాల మట్టి తరిలింపు విషయంలో గాని కనీస స్పందన లేకపోవడం విడ్డూరంగా కనిపిస్తుందని, ప్రత్యక్షంగా కళ్ళ ముందు ఇంత జరుగుతున్న అధికారులు కి లైవ్ లో ఉన్న వీడియోస్, ఫొటోస్ పెట్టి పొలాల లో మట్టి బయట కి తరలిస్తున్నారు అని చూపించిన అధికారులు మాత్రం తీరిగ్గా రాజా వారు చేపల చెరువు ఉంది,అందులో చేపలు ఉన్నాయి అన్నట్టు తరహాలో అక్కడ పొలం ఉంది,ఆ పొలం లో మట్టి ఫిల్లింగ్ చేస్తున్నారు అనే వింతవాదంలో అధికారులు స్టేట్మెంట్ ఇవ్వడం పై ప్రభుత్వాధికారులు అంటే నమ్మకం పోతుంది అని మండలంలోని గ్రామాల రైతులు, ప్రజలు, ప్రతి పక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు మేల్కొని పర్మిషన్లు లేని మట్టి తరలింపు పై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ప్రజలు కోరుకొంటున్నారు.

# వర్కవుట్స్‌కు ముందు ఉప్పు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు




బరువు తగ్గాలనుకునే వారు కేవలం వ్యాయామం చేస్తూ ఉంటే సరిపోదు. డైట్ పాటించాలి. ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. కార్బోహైడ్రేట్లు తక్కువుండే వాటినే తినాలి. పోషకాలు ఎక్కువగా, ఫ్యాట్ తక్కువగా ఉండే ఆహారాలు సమయపాలనతో తినడం ద్వారా బరువు తగ్గవచ్చు.

వ్యాయామానికి ముందు, వ్యాయామం తర్వాత ఎప్పుడు ఏం తినాలో కచ్చితంగా తెలిసుండాలి. కఠినమైన డైట్ పాటిస్తే సులభంగా బరువు తగ్గవచ్చు. అయితే ఉప్పు కూడా బరువు తగ్గించడంలో చాలా బాగా సహాయపడుతుంది.

ఉప్పు ఆరోగ్య ప్రయోజనాలు: ఉప్పు మానవ ఆరోగ్యానికి అవసరమైన ఖనిజం. ఇది రక్తపోటు, ద్రవ సమతుల్యత, కండరాల పనితీరును నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామ సమయంలో చెమట పట్టినప్పుడు, చెమట ద్వారా ఒంట్లోని ఉప్పు కోల్పోతారు. ఇది డీహైడ్రేషన్, కండరాల తిమ్మిరికి, అలసటకు దారి తీస్తుంది. వ్యాయామానికి ముందు ఉప్పు తీసుకోవడం వల్ల ఈ సమస్యలను నివారించవచ్చు అలాగే పనితీరు మెరుగుపరచుకోవచ్చు.

వర్కవుట్స్‌కు ముందు ఉప్పు తింటే కలిగే ప్రయోజనాలు: 1. మెరుగైన హైడ్రేషన్: ఉప్పు శరీరంలో నీటిని నిలుపుకోవడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ ను నివారించడానికి ఇది చాలా కీలకం. డీహైడ్రేషన్ వల్ల అలసట, తిమ్మిరి, హీట్ స్ట్రోక్‌కు దారితీస్తుంది.

2. కండరాల బలం పెరుగుతుంది: ఉప్పు కండరాలను కుదించడానికి సహాయపడుతుంది. భారీ బరువులు ఎత్తడానికి, ఎక్కువ సేపు హై ఇంటెన్సిటీతో వర్కవుట్స్ చేయడానిక సహాయపడుతుంది.

3. కండరాల అలసట తగ్గుతుంది: చెమట ద్వారా కోల్పోయిన ఎలక్ట్రోలైట్లను తిరిగి నింపడానికి సహాయపడుతుంది. ఇది కండరాల అలసటను తగ్గించడానికి, ఎండ్యూరెన్స్ ను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

4. పర్ఫార్మెన్స్ మెరుగుపడుతుంది: వ్యాయామం సమయంలో పనితీరును మెరుగుపరచడంలో ఉప్పు సహాయపడుతుంది. ఇది హైడ్రేషన్, కండరాల బలం, ఎండ్యూరెన్స్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

వ్యాయామానికి ముందు ఎంత ఉప్పు తీసుకోవాలి?: వ్యాయామానికి ముందు ఎంత ఉప్పు తీసుకోవాలనేది పూర్తిగా వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది. అర లీటరు నీటిలో సగం టీస్పూన్ ఉప్పు తీసుకోవడం మంచిది. దీని వల్ల కలిగే ప్రభావాలను గమనించుకుని కొంత మొత్తంలో ఉప్పును పెంచుకోవాలి లేదా తగ్గించుకోవాలి.

వ్యాయామానికి ముందు ఉప్పు ఎలా తీసుకోవాలి:

పుష్కలంగా నీరు తాగాలి: ఉప్పు తీసుకునేటప్పుడు పుష్కలంగా నీరు తాగడం చాలా ముఖ్యం. దీని వల్ల శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవచ్చు.

కొద్ది మొత్తంలో ప్రారంభించాలి: వ్యాయామానికి ముందు ఉప్పు తీసుకోవడం ప్రారంభిస్తుంటే.. కొద్ది మొత్తంలో ప్రారంభించడం కీలకం. క్రమంగా పెంచుకుంటూ పోవాలి.

శరీరం చెప్పేది వినాలి: డీహైడ్రేషన్ కు గురికావడం, వాంతులు, వికారం, మైకం లాంటి ఏవైనా ప్రతికూలతలు కనిపిస్తే వ్యాయామానికి ముందు ఉప్పు తీసుకోవడాన్ని తగ్గించాలి లేదా ఆపేయాలి.

# రెయిన్‌బో డైట్ అంటే ఏంటి?

రెయిన్‌బో కలర్ డైట్.. ఈ మధ్యకాలంలో బాగా ట్రెండ్ అవుతున్న డైట్ ఇది. దీని వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల వల్ల రెయిన్‌బో డైట్ బాగా ప్రాచుర్యం పొందింది. రెయిన్‌బో డైట్ లో రోజూ వివిధ రంగుల పండ్లు, కూరగాయలు తింటారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, శరీరానికి రోజూ కొన్ని సూక్ష్మ, స్థూల పోషకాలు అవసరం.

ఆరోగ్యంగా ఉండటానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల్యమైన ఆహారం తినడం చాలా కీలకం. శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలు దొరికేలా డైట్ ను సిద్ధం చేసుకోవడం ముఖ్యం. రెయిన్‌బో డైట్ తో అన్ని రకాల పోషకాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలా ఈ డైట్ ట్రెండ్ ప్రజాదరణ పొందుతోంది.

**రెయిన్‌బో డైట్‌ను ఎలా ఫాలో అవ్వాలంటే..:** ఎరుపు: ఆహారంలో రెడ్ కలర్ ను జోడించడానికి టమోటాల, ఎర్రని క్యాప్సికం, స్ట్రాబెర్రీలు, పుచ్చకాయ వంటి ఆహారాలను డైట్ లో భాగం చేసుకోవాలి. ఈ రెడ్ కలర్ ఫుడ్స్ గుండె, మూత్ర నాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

**ఆరెంజ్**: క్యారెట్, ఆరెంజ్, స్వీట్ పొటాటో (చిలగడదుంప), ఆప్రికాట్‌లను ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. ఆరెంజ్ కలర్ ఆహారాలు రోగనిరోధక వ్యవస్థకు కూడా మద్దతు ఇస్తాయి.

**పసుపు:** పసుపు రంగు ఆహారాలు దృష్టిని మెరుగుపరచడంలో సహాయ పడతాయి. వివిధ రకాల క్యాన్సర్లను నివారిస్తాయి. పైనాపిల్స్, అరటిపండ్లు, పసుపు రంగు క్యాప్సికం, నిమ్మకాయలు వంటి పసుపు పండ్లు, కూరగాయలను రెయిన్‌బో డైట్ లో చేర్చుకోవచ్చు.

**ఆకుపచ్చ**: బచ్చలికూర, బ్రొకలీ, అవకాడోలు, కివి, ఇతర ఆకు కూరలు రెయిన్‌బో డైట్ కి సరైనవి. ఆకుపచ్చ రంగు కూరలు గర్భంతో ఉన్న వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుసతాయి. న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్ ను నివారిస్తుంది కాబట్టి అవి గర్భం దాల్చిన వారికి ఎంతో మేలు చేస్తాయి.

బ్లూ, పర్పుల్: నీం, ఊదా రంగు కూరగాయలు, పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయ పడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బ్లూ బెర్రీస్, పర్పుల్ గ్రేప్స్, వంకాయ, పర్పుల్ క్యాబేజీలను రెయిన్‌బో డైట్ లో చేర్చుకోవచ్చు.

**తెలుపు:** ఆహారంలో తెలుపు రంగును జోడించడం వల్ల



ఎముకలు, దంతాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెయింటైన్ చేయడంలో సహాయపడుతుంది. కాలీఫ్లవర్, ఉల్లిపాయలు, వెల్లుల్లి, పుట్టగొడుగులు రెయిన్‌బో డైట్ లో చేర్చుకోవడానికి మంచి ఎంపికలు.

**రెయిన్‌బో డైట్ ఆరోగ్య ప్రయోజనాలు:** రంగురంగుల పండ్లు, కూరగాయల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అలాగే కేలరీలు తక్కువగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బరువును నిర్వహించవచ్చు. వీటిని తినడం ద్వారా కడుపు నిండిన భావన కలిగి ఆకలి నియంత్రణలో ఉంటుంది.

రంగురంగుల ఆహారం శరీరంలో ఫైటోకెమికల్స్ ను నింపుతుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. అలాగే వీటిల్లో కేలరీలు తక్కువ స్థాయిలో ఉంటాయి. ఇందులో పుష్కలంగా ఉండే ఫైబర్ వల్ల మలబద్ధకం సమస్య దూరమవుతుంది. అలాగే ప్రేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది.

విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో నిండిన రంగురంగుల పండ్లు, కూరగాయలు చర్మ సౌందర్యానికి సహాయపడతాయి. ఇవి చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు కాంతివంతం చేస్తాయి. శరీరానికి రోజూ అవసరమయ్యే పోషకాలు ఈ రెయిన్‌బో డైట్ వల్ల లభిస్తాయి.

# ఫేషియల్ చేయించుకున్నారా?



అందంగా కనిపించడాని చాలా మంది ఫేషియల్ చేయించుకుంటారు. పింపుల్స్, మచ్చలు తొలగిపోయి చర్మం ప్రకాశవంతంగా మెరిసిపోవడానికి రకరకాల ఫేషియల్స్ చేయించుకుంటారు. ఫేషియల్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఫేషియల్ చేయించుకున్న తర్వాత తెలియక చేసే కొన్ని పొరపాట్ల వల్ల చర్మం తిరిగి కాంతిహీనంగా మారుతుంది.

ఫేషియల్ ప్రయోజనాలు: ముఖంపై చర్మాన్ని ఫేషియల్స్ రిలాక్స్‌గా, రిఫ్రెష్‌గా, మెరిసేలా చేస్తాయి. ఫేషియల్ ముఖంపై ఉన్న చర్మానికి రక్త ప్రసరణను, శోషరస ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మంలోకి పోషకాలు చొప్పించి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఫేషియల్స్‌లో చాలా రకాలు ఉంటాయి. యాక్నే తగ్గించడం నుండి చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి రకరకాల ఫేషియల్స్ మార్కెట్ లో అందుబాటులో ఉంటాయి.

ఫేషియల్స్ చర్మం కింద రక్త ప్రవాహాన్ని ప్రసరింపజేయడం ద్వారా చర్మ కణాలను పునరుజ్జీవింపజేయడంలో సహాయపడతాయి. ఇది శోషరస వ్యవస్థ వల్ల ఏర్పడే ఉబ్బరాన్ని, ద్రవాలను తగ్గిస్తుంది. మెరుగైన రక్త ప్రసరణ వల్ల చర్మం నుండి టాక్సిన్స్ తొలగిపోతాయి. అలాగే పోషకాలు, ప్రోటీన్లు, ఆక్సిజన్ అందిస్తాయి.

ఫేషియల్ చేయించుకున్న తర్వాత ఏం చేయాలంటే..

1. హైడ్రేటెడ్‌గా ఉండాలి: పుష్కలంగా నీరు తాగాలి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. దీని వల్ల చర్మం తేమగా ఉంటుంది. మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. నాణ్యమైన యాంటీ ఆక్సిడెంట్లు తీసుకోవాలి. ఫేషియల్ చేయించుకున్న తర్వాత ముఖం ఎర్రగా మారినా, దురద, మొటిమలు వంటి అలెర్జీలు వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి.

2. సున్నితమైన క్లెన్సర్ వాడాలి: చర్మంపై పేరుకుపోయిన దుమ్ము ధూళిని, మృతకణాలను తొలగించడానికి సున్నితమైన క్లెన్సర్ వాడాలి. ఏదైనా క్లెన్సర్ వాడే ముందు పరీక్షించుకోవాలి.

3. చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయాలి: ఫేషియల్ తర్వాత చర్మం పొడి బారినట్లుగా, సున్నితంగా మార వచ్చు. తేమను తిరిగి పొందడానికి మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

4. సన్‌స్క్రీన్ రాసుకోవాలి: ఫేషియల్ తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోవద్దు. సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల సూర్యుడి హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మానికి రక్షణ లభిస్తుంది. కనీసం %ఞాఖీ%-30 ఉన్న సన్‌స్క్రీన్ ఎంచుకోవడం మర్చిపోవద్దు.

ఫేషియల్ చేయించుకున్న తర్వాత ఏం చేయకూడదంటే..

1. చర్మాన్ని వేడికి దగ్గరగా ఉంచడం: ఫేషియల్ చేసిన వెంటన అధిక వేడి లేదా చెమట కలిగించేలా వేడి ప్రాంతాల్లో ఉండకూడదు. స్టీమ్ బాత్, హాట్ వాటర్, ఎండలోకి వెళ్లడం లాంటివి చేయకూడదు. ఇలా చేయడం వల్ల చర్మం ఎర్రగా మారుతుంది. చికాకు కలిగిస్తుంది.

2. ముఖ వెంట్రుకలను వాక్సింగ్ చేయడం: ముఖంపై ఉన్న వెంట్రుకలను తొలగించడానికి వాక్సింగ్ చేయాలనుకుంటే ఫేషియల్ చేయించుకోవడానికి రెండు, మూడు రోజుల ముందు వాక్సింగ్ చేయించుకోవడం మంచిది. ఫేషియల్ ద్వారా చర్మం లోతుగా ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. ఇలాంటప్పుడు వాక్సింగ్ చేస్తే చర్మ రంధ్రాల్లోకి బ్యాక్టీరియా చేరుతుంది.

3. ముఖాన్ని తాకడం: చాలా మంది ముఖాన్ని తాకుతుంటారు. ఎక్కడెక్కడో ముట్టుకున్న తర్వాత అవే చేతులతో ముఖాన్ని తాకడం ద్వారా చేతులకు ఉండే మురికి, బ్యాక్టీరియా ముఖంపైకి చేరతాయి. దీని వల్ల చర్మంపై మచ్చల్లాంటివి ఏర్పడతాయి.

4. వెంటనే మేకప్ వేయడం: ఫేషియల్ చేయడం ద్వారా చర్మం లోతుగా ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. వెంటనే మేకప్ వేయడం, కాస్మోటిక్స్ వాడటం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి వెళ్తాయి. దీని వల్ల చికాకు కలుగుతుంది. మొటిమలు రావడానికి కారణం అవుతుంది.

5. కెమికల్ పీల్స్ వాడటం: ఫేషియల్ తర్వాత వెంటనే కెమికల్ పీల్స్ వాడటం ఎట్టిపరిస్థితుల్లోనూ మంచిది కాదు. దీని వల్ల చర్మ సమస్యలు రావొచ్చు.

# ఇంట్లో మొక్కలు పెంచుతున్నారా?

ఇంట్లో మొక్కలు పెంచుకోవడం అంటే చాలా మందికి ఇష్టంగానే ఉంటుంది. అవి ఇంటికి సహజ సౌందర్యాన్ని తీసుకువస్తాయి. ఇల్లు చూడటానికి పచ్చగా కలకలలాడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచుకోవడం ద్వారా కేవలం ఆకర్షణగా మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు. ఇండోర్ ప్లాంట్స్ వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు.

1. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది: పచ్చని మొక్కలతో సమయం గడపడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుందని పలు పరిశోధనలు తేల్చాయి. మొక్కల్లో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ తక్కువ స్థాయిలో ఉంటుంది. దాని వల్ల ప్రశాంతత, విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. అందువల్లే ఈ మధ్య చాలా ఆసుపత్రులు తమ డిజైన్లలో మార్పులు చేసి మరీ మొక్కల పెంపకంపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు.

2. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఇండోర్ మొక్కల పెంచుకోవడం వల్ల ఒత్తిడి స్థాయిలను చాలా వరకు తగ్గించుకోవచ్చు.మొక్కల చుట్టూ ఉండడం వల్ల మీరూ చాలా ప్రశాంతంగా ఫీలవుతుంటారు. దీని వల్ల ఒత్తిడి తగ్గడమే కాదండోయ్ జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

3. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మొక్కలుపైటో సైడ్లను విడుదల చేస్తాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియా మరియు వైరస్ లతో పోరాడడానికి సహాయపడే సహజ రసాయనాలు. మీ ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల మీరు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలను తగ్గించుకోవచ్చు.



4. మెరుగైన నిద్ర మొక్కలు ఒత్తిడిని తగ్గిస్తూ.. విశ్రాంతిని ప్రోత్సహిస్తాయి. లావెండర్ సహా జాస్మిన్ తో సహా కొన్ని మొక్కలు మంచి నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడే ఉపశమన ప్రభావాలను కల్గి ఉంటాయి.

కాబట్టి మీరు ఇంట్లో, ఇంటి ఆవరణలో వీలైనంత ఎక్కువగా మొక్కలను పెంచుకోండి. మీ మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని బాగు చేసుకోండి.

## చెవి విషయంలో ఈ నిర్లక్ష్యం చేస్తే సౌండ్ శాశ్వతంగా కట్ అయిపోవడం ఖాయం



చాలా మంది చెవి సమస్యలను తేలికగా తీసుకోవడం చూస్తుంటాం. చాలా సార్లు సమస్య పెరిగి తట్టుకోలేక డాక్టర్ దగ్గరకు పరిగెత్తుతుంటాం. చెవికి సంబంధించిన ప్రతి చిన్న, పెద్ద సమస్య గురించి నిపుణులతో సలహా పాటించాల్సిందే. చెవి ఆరోగ్యం కోసం ఈ 7 విషయాలు తప్పక పాటించాలి.

చెవిలో నిరంతరం దురద, చెవి నొప్పి మొదలైన చిన్న సమస్యలపై కూడా శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరూ ప్రతి 6 నెలలకోసారి చెవి పరీక్ష చేయించుకోవాలి.

చెవి దురదగా ఉంటే, వేలిని చొప్పించడం మంచిది కాదు. ఇలా చేస్తే దురద మరింత పెరుగుతుంది.

చెవి లోపల ఇయర్ బడ్స్ లేదా కాటన్ ఏదైనా పెట్టుకోవడం సరికాదు. దీని వల్ల ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంది. మీరు శుభ్రం చేయవలసి వస్తే, అప్పుడు కనిపించే చెవి బయటి భాగాన్ని మాత్రమే శుభ్రం చేయండి.

చెవి లోపల మైనం తయారీ అనేది సహజ ప్రక్రియ. చెవి ఆరోగ్యానికి ఇది చాలా ముఖ్యం. మైనం యాంటీఅలెర్జిక్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గా పనిచేస్తూ చిన్న చిన్న కీటకాలను సైతం చెవిలో దూరకుండా చేస్తుంది.

చెవిలోంచి మైనం బయటకు వచ్చే ప్రక్రియ కూడా సహజమే. కొందరిలో వాక్స్ దానంతట అదే బయటకు రానప్పుడు చెవిలోపల గట్టిపడుతుంది. ఈ సందర్భంలో, డాక్టర్ సహాయం తీసుకోవాలి.

చెవిలో కొబ్బరి నూనె పోయకూడదు.

ప్రతిరోజూ 1 గంటకు పైగా మొబైల్ ఫోన్‌లో చెవికి దగ్గరగా మాట్లాడటం, మొత్తం వాల్యూమ్‌లో 60% కంటే ఎక్కువ వాల్యూమ్‌లో సంగీతం వినడం కూడా వినికిడి లోపం కలిగిస్తుంది. మీరు స్పీకర్ మోడ్‌లో మొబైల్‌ని మాట్లాడటం మేలు.

**ఈ వస్తువులను చెవిలో పెట్టకండి:** కొందరు వేలితో, అగ్గిపుల్లతో, బైక్ కీతో కూడా చెవులోపలి మైనం తీస్తుంటారు. ఇలా చేయడం ద్వారా, కాస్త ఉపశమనం పొందుతారు. కానీ చెవిలో అగ్గిపుల్లలు, పిన్నులు లేదా కీ చెయిన్ లు పెట్టడం వల్ల ఇన్ఫెక్షన్ వస్తుంది. చెవిలో నొప్పి, లేదా చీము రావడం, నొప్పి కూడా ప్రారంభమైనప్పుడు ENT నిపుణుడిని కలిస్తే మంచిది.

**సాధారణంగా చేసే చెవి పరీక్షలు ఇవే:**

**ఎయిర్-కండక్షన్ టెస్టింగ్:** ఈ పరీక్షను ప్యూర్ టోన్ ఆడియోమెట్రీ అని కూడా అంటారు. ఇందులో రోగికి హెడ్‌ఫోన్ అమర్చుతారు. టోన్ హెడ్‌ఫోన్‌లకు పంపుతారు. రోగి ఆ శబ్దాన్ని వినగానే చేయి పైకెత్తాలి లేదా ఇచ్చిన బటన్‌ను నొక్కాలి. రోగి వినికిడి సామర్థ్యం ఎలా ఉందో ఇది చూపిస్తుంది.

**బోన్ కండక్షన్ టెస్టింగ్:** దీని ద్వారా రోగి లోపలి చెవి సామర్థ్యాన్ని పరీక్షిస్తారు. ఇందులో చెవుల్లోకి చిన్నపాటి శబ్దాలను పంపి వినికిడి సామర్థ్యాన్ని పరీక్షిస్తారు.

**స్పీచ్ టెస్టింగ్:** ఇందులో పేషెంట్ ఇతరుల మాటలను ఏ మేరకు వింటాడో, అర్థం చేసుకోగలడో చెక్ చేస్తారు.

**టైంపానోమెట్రీ టెస్ట్:** ఈ పరీక్ష చెవిపోటుపై గాలి ఒత్తిడిని కొలుస్తుంది. చెవిలో ద్రవం లేదా మైనపు చేరడం లేదని కూడా ఇది చూపిస్తుంది.

**ఎకౌస్టిక్ రిఫ్లెక్స్ టెస్టింగ్:** ఇందులో మధ్య చెవి కండరాల కదలికను పరీక్షిస్తారు.

## రోజూ ఇవి నానబెట్టి తింటే మధుమేహమైనా, కొలెస్ట్రాల్ అయినా దూరం కావల్సిందే



ఆధునిక జీవనశైలి, వివిధ రకాల ఆహారపు అలవాట్లు మనిషి ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంటాయి. వివిధ రకాల వ్యాధులకు కారణమౌతుంటాయి. ఈ వ్యాధుల్లో ముఖ్యమైనవి డయాబెటిస్, రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులున్నాయి. డయాబెటిస్ నియంత్రణలో నట్స్ అద్భుతంగా పనిచేస్తాయంటున్నారు.

నట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ప్రతిరోజూ నానబెట్టిన నట్స్‌తో రోజు ప్రారంభిస్తే అద్భుతమైన ప్రయోజనాలున్నాయి. నట్స్ రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉండటమే కాకుండా చాలా రకాల వ్యాధుల్నించి కాపాడుతాయి. అదే సమయంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పూర్తిగా అదుపులో ఉంటాయి.

ఇటీవలి కాలంలో చాలామంది అధిక బరువు లేదా స్థూలకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బరువు తగ్గడమనేది ఎప్పుడూ ఆరోగ్యకరమైన విధానంలో ఉంటేనే మంచిది. లేకపోతే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందుకే బరువు సులభంగా తగ్గించుకోవాలంటే..నట్స్ మంచి ప్రత్యామ్నాయం. రోజూ నట్స్ తీసుకోవడం వల్ల బరువు చాలా వేగంగా తగ్గుతుంది.

చర్మ సంరక్షణ కూడా ఆరోగ్య పరిరక్షణలో అత్యంత కీలకం. వాల్‌నట్స్, బాదంలు ఫ్రీ రాడికల్స్‌ను దూరం చేయడంలో అద్భుతంగా ఉపయోగపడతాయి. వీటిలో ఉండే పోషకాలు సెల్స్ డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. నట్స్‌తో ఏ విధమైన దుష్పరిణామాలుండవు. చర్మాన్ని సంరక్షించడమే కాకుండా యౌవనంగా ఉంచుతుంది. దీనికోసం ప్రతిరోజూ నానబెట్టిన నట్స్‌ను ఉదయం వేళ తీసుకోవాలి. ప్రతిరోజూ మీ దినచర్యను నట్స్‌తో ప్రారంభిస్తే ఆరోగ్యంతో పాటు చర్మ సంరక్షణ కూడా ఉంటుంది.

నట్స్‌తో కలిగే ప్రయోజనాల్లో అతి ముఖ్యమైంది డయాబెటిస్ నియంత్రణ. రాత్రి వేళ నానబెట్టిన నట్స్ రోజూ ఉదయం పరగడుపున తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్స్ ఆ రోజంతా నియంత్రణలో ఉండేందుకు వీలుంటుంది. మీరు మధుమేహ వ్యాధిగ్రస్థులైతే నట్స్‌ను డైట్‌లో భాగంగా చేసుకోవాలి.

## తగ్గిన వంటగ్యాస్ సిలిండర్ ధరలు



గ్యాస్ ధరలను తగ్గిస్తూ ఆయిల్ కంపెనీలు ప్రకటన చేసాయి. ప్రతీ నెలా 1వ తేదీన వంట గ్యాస్ సిలింధర్ ధరల్లో మార్పులను చమురు సంస్థలు ప్రకటిస్తాయి. ఈ రోజు నుంచి జూన్ 1వ తేదీ నుంచి మార్పులు చేసిన ధరలను వెల్లడించాయి. ఈ రోజు నుంచి వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.83.5 తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. గతం కంటే ఈ సారి తగ్గింపు మరింత పెరిగింది. ఇదే సమయంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

ఎల్పీజీ ధరల్లో మార్పులు: అంతర్జాతీయ మార్కెట్ కు అనుగుణంగా ప్రతీ నెలా ఎల్పీజీ ధరల్లో మార్పులు చేస్తూ ఆయిల్ కంపెనీలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. గత కొద్ది నెలలుగా వాణిజ్య అవసరాలకు వినిగియోగించే సిలిండర్ల ధరల విషయంలో చమురు కంపెనీలు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. గృహ అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరల్లో మాత్రం మార్పులు జరగటం లేదు. ప్రతీ నెలా సమీక్షలో భాగంగా ఈ రోజు నుంచి ప్రారంభమైన జూన్ మాసంలో వాణిజ్య సిలిండర్ ధర తగ్గిస్తూ చమురు కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.83.5 మేర తగ్గించాయి. ఈ నిర్ణయం ద్వారా కేవలం వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్ల ధరల్లో మాత్రమే మార్పు ఉంటుంది.

కొత్త ధరలు ఇలా: గత నెలలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.1856.50 ఉండేది. ఈ సమయంలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1103 వద్ద కొనసాగుతోంది. కోల్‌కతాలో 1960.50 ఉండగా, తగ్గింపు తర్వాత రూ.1875.50కి చేరింది. ముంబైలో రూ.1808.5 నుంచి రూ.1725కి తగ్గింది. అలాగే చెన్నైలో 2021.50 నుంచి రూ.1937కు చేరింది. గత నెలలో అంటే మే 1న ఇదే సిలిండర్ ధర్‌పై రూ.172 తగ్గింది. ఇదే సమయంలో తాజాగా బంగారం..వెండి ధరలు మరోసారి పెరిగాయి. ఈ రోజు ఉదయం బులియన్ మార్కెట్ లో నమోదైన ధరల ప్రకారం 22 క్యారెట్ల 10 గ్రాముల (తులం) బంగారం ధర రూ.55,850 లు ఉండగా.. 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.60,930 గా ఉంది. 22 క్యారెట్ల బంగారంపై రూ.400, 24 క్యారెట్లపై 440 మేర ధర పెరిగింది. కాగా, కిలో వెండి ధర రూ.4200 మేర పెరిగి రూ.76,800 లుగా కొనసాగుతోంది.

పెరిగిన బంగారం ధర: హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,850 ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,930 గా కొనసాగుతోంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,850, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,930 గా నమోదైంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.55,850, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.60,930 లుగా ఉంది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.72,800 లుగా కొనసాగుతోంది. ముంబైలో కిలో వెండి ధర రూ.76,800, చెన్నైలో కిలో వెండి ధర రూ.76,800, బెంగళూరులో రూ.72,000 గా నిర్ణయించారు. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.76,800, విజయవాడలో రూ.76,800, విశాఖపట్నంలో రూ.76,800 గా కొనసాగుతోంది.

## రామాపురంలో మళ్లీ వివాదం



వేటపాలెం మండలం రామాపురంలో మళ్లీ వివాదం రాజుకుంది. ఇరువర్గాల ఘర్షణలో గ్రామస్థులతో పాటు చీరాల గ్రామీణ సీఐ మల్లికార్జునరావు మరో ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. రామాపురం మత్స్యకార గ్రామం. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే గ్రామానికి చెందిన ఒకరు చేతబడి చేస్తున్నారనే అనుమానంతో గ్రామస్థులు అతడ్ని నిలదీశారు. ఈ నేపథ్యంలో ఆ వర్గానికి చెందిన 85 కుటుంబాలు గ్రామం నుంచి వచ్చేసి ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నాయి. దీనిపై ఈనెల 20న ఇరువర్గాలను కలిపేందుకు తీరప్రాంత పెద్దలు చేసిన ప్రయత్నం విఫలం కావడంతో కేసులు పెట్టుకున్నారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారం రోజులపాటు ఆగ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. తదనంతరం 24న పెద్దల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేసి అందర్నీ కలిపారు.

మాటామాట పెరిగి ఘర్షణ: బుధవారం సాయంత్రం చేతబడి చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వర్గానికి చెందిన వారికి గ్రామస్థుల మధ్య మాటామాట పెరిగింది. ఈ సమయంలో ఇరువర్గాలు ఒకరిపై మరొకరు దాడిచేసు కున్నారు. విషయం తెలియడంతో చీరాల గ్రామీణ సీఐ మల్లికార్జునరావు ఘటనా స్థలానికి చేరుకుని అప్పటికే పికెట్‌లో ఉన్న సిబ్బంది సాయంతో వివాదాన్ని ఆపడానికి ప్రయత్నించారు. ఇరువర్గాల ఘర్షణలో సీఐతో పాటు నలుగురు హెడ్ కానిస్టేబుళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. 85 కుటుంబాలకు చెందిన కాటంగారి మోహనర్రావు, కనకయ్య, చందు, సీతమ్మ, పండుస్వామితో పాటు మరికొందరికి దెబ్బలు తగలడంతో వీరందరూ చీరాల వైద్యశాలకు చికిత్స కోసం చేరుకున్నారు. ఘటనా స్థలానికి చీరాల డీఎస్పీ ప్రసాదరావు చేరుకుని పరిస్థితిని అదుపు చేయడంతో పాటు గ్రామంలో తిరిగి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న చీరాల వైకాపా నియోజకవర్గ బాధ్యుడు కరణం వెంకటేష్ ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు.

# యూపీలో ఆధార్ తరహాలోనే ఫ్యామిలీ ఐడీ కార్డు



ఉత్తర్ ప్రదేశ్ లో యోగీ ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలోని బీజేపీ సర్కార్ ఒక కుటుంబం-ఒక గుర్తింపు కార్డు పేరుతో ఓ కొత్త పథకం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ కుటుంబానికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. వీటి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఇప్పటివరకూ 78 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో 33 వేలకు పైగా దరఖాస్తులకు ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు యోగీ ప్రకటించారు.

యూపీలోని ప్రతి కుటుంబంలో కనీసం ఓ సభ్యునికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నారు. ఒక కుటుంబం-ఒక గుర్తింపు పథకం కింద ప్రతి కుటుంబానికి ఈ ప్రత్యేక గుర్తింపును జారీ చేస్తున్నారు. రాష్ట్రంలో కుటుంబ యూనిట్ల ప్రత్యక్ష, సమగ్ర డేటాబేస్ ఏర్పాటు కోసం ఈ పథకం అమలు చేస్తున్నారు. ఈ డేటాబేస్ లబ్ధిదారులకు అందిస్తున్న పథకాల మెరుగైన నిర్వహణ, సకాలంలో అందజేయడం, పారదర్శక నిర్వహణ, అర్హులైన వ్యక్తులకు పథకం పూర్తి ప్రయోజనాన్ని అందించేందుకు జారీ చేస్తున్నారు.

అలాగే సాధారణ ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలను సరళీకృతం చేయడంలోనూ కుటుంబ కార్డు ఉపయోగపడుతుందని యోగీ సర్కార్ చెబుతోంది. కుటుంబ ఐడీల ద్వారా తీసుకున్న సమగ్ర డేటాబేస్ ఆధారంగా ఉపాధి కోల్పోయిన కుటుంబాలను గుర్తించి, వారికి ప్రాధాన్యతపై సరైన ఉపాధి అవకాశాలను అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీంతో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా కుటుంబ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరుతోంది.

వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న యోగీ ఆదిత్యనాథ్.. రాష్ట్రంలో ఇప్పటికే అభివృద్ధిని పరుగులు తీయించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే సమయంలో సంక్షేమంపైనా ఫోకస్ పెట్టడం ద్వారా ఓటర్లను ఆకట్టుకునేందుకు యోగీ ప్రయత్నాలు చేస్తున్నారు.

## జార్జి క్లబ్ లో నేటి నుండి రాష్ట్రస్థాయి ఆహ్వానపు నాటక ప్రదర్శనలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జార్జి క్లబ్ ఆధ్వర్యంలో వై కే నాగేశ్వరరావు నాటక పరిషత్, ఆది లీలా ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో ఈనెల 2 నుండి మూడు రోజులు పాటు జరుగు ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటక ప్రదర్శనల ప్రచార పత్రికలను జార్జి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, మల్ల చంద్రశేఖర్ ఆవిష్కరించారు. జార్జ్ క్లబ్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగే నాటికల ప్రదర్శనకు వై కే నాగేశ్వరరావు లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారని తెలిపారు. క్లబ్బు ఆవరణలో ఉన్న కొణతాల వెంకటనారాయణమ్మ కళావేదికకు ఆర్థిక సాయం అందించిన కొణతాల పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులు 25000 నాటికలకు ఆర్థిక సాయం అందించారు. ఇంతవరకు జార్జ్ క్లబ్ టెన్నిస్ సెటిల్ బ్యాట్మెంటన్ టేబుల్ టెన్నిస్ జిమ్ ద్వారా వ్యాయామ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వస్తుందన్నారు. ఈ ఏడాది వెయిట్ లిఫ్టింగ్ వేసవి శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది టెన్నిస్ షటిల్ క్రీడలలో కూడా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు నిర్ణయించమన్నారు. మూడు రోజులపాటు జరిగే నాటిక పోటీల్లో పాల్గొనే మహిళ కళాకారులకు స్థానిక ముప్పన సిల్క్స్ యాజమాన్యం లాంచనంగా చీరలను అందజేయనున్నారు. నాటక పోటీలను ప్రోత్సహించేందుకు వచ్చే ప్రేక్షకులకు స్నాక్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. క్రీడాకాలారంగాలకు అనకాపల్లి పెట్టింది పేరని వరవడిని జార్జ్ క్లబ్లో భవిష్యత్తులో కూడా కొనసాగించాలని భావిస్తున్నామన్నారు. రెండవ తేదీన నిర్జీవ నినాదం నిశ్శబ్ద మానీ ఖరీదు ఎంత?. మూడో తేదీన రైతే రాజు ,అతీతం నాటికలు ప్రదర్శించబడతాయి నాలుగవ తేదీన నాన్న నేను వచ్చేస్తా, ఆలీతో సరదాగా అనే నాటికలు ప్రదర్శించబడతాయి. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రదర్శించబడే ఈ నాటికలకు కళాభిమానులు తప్పకుండా హాజరై నాటక ప్రదర్శనలను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు కోశాధికారి ఏవి నూకేశ్వరరావు (శ్రీను), నాటికి పోటీల ఆర్గనైజర్ కే యం నాయుడు పాల్గొన్నారు

# ఘనంగా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్రావు జన్మదిన వేడుకలు



కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్): గొంప గోవిందు ఆధ్వర్యంలో కస్తూరి వెంకట్రావు జన్మదిన వేడుకలు ఈరోజు అనగా 1-6- 2023న నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిటీ అధ్యక్షులు గొంపా గోవిందరాజు పాల్గొని శాలువా కప్పి కేకు కట్ చేసి మొదటి సారిగా కస్తూరి వెంకటరావుకి తినిపించి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని అభినందించారు.

ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులకు బీసీ నాయకులకు పాల్గొన్న కార్యకర్తలకు అభినందించారు రాష్ట్ర అధికార ప్రతినిధి వజ్జీపతి శ్రీనివాసరావు స్టేట్ సేవాదళ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బమ్మిడి గంగాధర్ బీసీ సెల్ చైర్మన్ కాకినాడ చిన్నబాబు స్టేట్ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీ కోడిబాని పరదేశి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సోడాదాసి సుధాకర్ 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రం కనకరాజు తది తరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘ కార్యాలయంలో ఘనంగా సీఐటీయూ 53వ ఆవిర్భావ దినోత్సవం



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): స్థానిక బైపాస్ రోడ్డు వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం కే చిన్న డి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు డిఎస్ బాబ్జి గారు హాజరై మాట్లాడుతూ దేశంలోని రాష్ట్రంలోని కార్మిక హక్కులపై తీవ్రమైన నిర్బంధాలు పెడుతున్నారు కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని అడిగే వారిపై దాడులు చేస్తున్నారు అనేక పోరాటాలు చేసి ఆవిర్భించిన సిఐటియు ఆధ్వర్యంలో సంఘటితంగా కార్మికులు ఔట్సోర్సింగ్ వర్కర్లు పోరాటం చేయడం జరుగుతుంది రాబోవు రోజుల్లో కూడా పెద్ద ఎత్తున కార్మికులకు కనీస అవసరాలు కై ఆందోళనలు నిర్వహించేందుకు ముందుకు వెళుతుందని ఎంతో మల్ల యోధులు మన భారతదేశం తరుపున పోరాటం చేసి కుస్తీ పోటీల్లో పథకాలు సాధించిన వారికి ఈ రోజున లైంగిక దాడులు చేయడం అనేది చాలా సిగ్గుమాలిన చర్య అని ఈ బిజెపి నాయకుడు బ్రిజుభూషణ్ సింగ్ ను అరెస్టు చేయాలి అలాగే ఆ మల్ల యోధులకు సరైన న్యాయం జరగాలని ఢిల్లీలో ఆందోళన చేస్తున్న వారికి సిఐటియు మద్దతు తెలియజేస్తుంది అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జి వీరబాబు మోరుకుర్తి సూరిబాబు కే రమణ టి కిరణ్ డి గోపాలకృష్ణ రాంబాబు ఎం శ్రీను జి మాణిక్యాలరావు బి అప్పారావు అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురంలో మలేరియా నివారణ మాసోత్సవాలు ప్రారంభం

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ జోన్ 5 పరిధి మల్కాపురం ఏరియా 62వ వార్డు త్రినాధపురంలో గురువారం జిల్లా మలేరియా విభాగం, జీవీఎంసీ మలేరియా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మలేరియా నివారణ మాసోత్సవాలను (జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం) వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రతీ వార్డుకి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి అందులో ఆధునిక టెక్నాలజీలతో కూడిన పరికరాలతో అమర్చి తద్వారా ప్రజలకు అతి చేరువలో మెరుగైన వైద్యసేవలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు.




డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధుల నివారణకు అటు జిల్లా ఆరోగ్యశాఖ, ఇటు జీవీఎంసీ మలేరియా విభాగం అహర్నిశలు కృషి చేస్తున్నారని అయితే ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ ఇంటిలోపల, పరిసరాలలోను నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వ్యర్థాలను కూడా ఎక్కడపడితే అక్కడ వేయడం వలన వర్షపు నీరు ఆ వ్యర్థాలలో పడి నిల్వ ఉండడం వలన కూడా సీజనల్ వ్యాధికారక దోమలు ఉత్పత్తి చెందే అవకాశం ఉందన్నారు. మలేరియా సిబ్బందికి ప్రజలు తగిన సహకారం అందించి సీజనల్ వ్యాధుల రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలు ఈ నెల 30వ తేదీ వరకూ జరుగనున్నాయన్నారు. జీవీఎంసీ కమీషనర్ సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు బయాల్జిస్ట్ చక్రవర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ అవగాహణ ర్యాలీలో జిల్లా మలేరియా నోడల్ అధికారి నాగశ్రీను, మల్కాపురం ఏరియా మలేరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ నవరత్నం, హెల్త్ అసిస్టెంట్లు రోమాల వేణుబాబు, రాజ్ కుమార్, హెల్త్ సెక్రటరీ రమ్య తదితరులతో పాటు మలేరియా సూపర్ వైజర్లు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్ 2)

శ్రీశైలం, కాళేశ్వరం, ద్రాక్షారామం ఈ మూడు దేవాలయాల మధ్య భూ భాగం కాకతీయులు పాలించిన ఈ ప్రాంతాన్ని త్రిలింగ దేశం అనేవారు. కాలగమనంలో తెలంగాణ అనే పదంగా మారింది. స్వతంత్ర్య భారతదేశంలో 29 వ రాష్ట్రంగా తెలంగాణ 2014 జూన్ 2 న ఆవిర్భవించింది. దేశ స్వాతంత్ర్యానంతరం నిజాం పాలనలోని తెలంగాణ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17 న విముక్తి పొందింది. 1956 ఫిబ్రవరి 20 న తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాల నాయకుల మధ్య పెద్ద మనుషుల ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం 1956 నవంబర్ 1 న అవతరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ప్రాంతం భాగమైంది. వివిధ కారణాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ప్రారంభమైంది. 1969 ఫిబ్రవరి 28 న తెలంగాణా ప్రజాసమితి ఏర్పాటుతో ఈ ఉద్యమం ఊపందుకుంది. తర్వాత ఆ డిమాండ్ వెనుకబడింది. తెలుగుదేశం పార్టీ నుండి బయటకు వచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన 2009 నవంబర్ 29 న నిరాహారదీక్ష ప్రారంభించగా, 2009 డిసెంబర్ 9 న కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. 2010 లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటీని నియమించగా ఆ కమిటీ అరు ప్రతిపాదనలు చేసింది. తర్వాత 2011 మార్చి 10 న హైదరాబాద్ ట్యాంక్ బాండ్ పై నిర్వహించిన మిలియన్ మార్చ్ సంచలనం రేపింది. 2013 అక్టోబర్ 3 న ప్రత్యేక తెలంగాణ ఏర్పాటును కేంద్రమంత్రి మండలి ఆమోదించింది. 2014 ఫిబ్రవరి 18 న తెలంగాణా ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతు తో లోక్ సభ ఆమోదించింది ఫిబ్రవరి 20 న , రాజ్యసభలలో ఆమోదం పొందిన తెలంగాణ బిల్లుకు 2014 మార్చి 1 న రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. 2014 జూన్ 2 న 10 జిల్లాల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ ఉద్యమకారులు దశాబ్దాల కల నిజమైంది. ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇది దేశంలోని రెండవ తెలుగు రాష్ట్రం. ప్రస్తుతం తెలంగాణా లో 31 జిల్లాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర అధికార జంతువు దుప్పి, అధికార పక్షి పాలపిట్ట, అధికార పుష్పం తంగేడు పువ్వు,



అధికార ఫలం మామిడి, అధికార వృక్షం జమ్మి చెట్టు, అధికార క్రీడా కబడ్డీ. 2018 లో గడువు ముందుగా జరిపిన ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర సమితి విజయం సాధించి కె.చంద్ర శేఖర్ రావు రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108

## ప్రశాంతం గా ఇంటర్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో ఇంటర్మిడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతం గా జరిగాయని కొత్తకోట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి. కుమార్ తెలిపారు. అయన అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మే 24 తారీకు నుండి కళాశాల నందు ప్రారంభం అయిన ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మే 31 వరకు ఉదయం మరియు మధ్యాహ్నం వేళల్లో జరిగాయాన్నారు.మొదటి మరియు ద్వితీయ సంవత్సర%శీ% సంబంధీ%శీ%చిన విద్యార్థులు జనరల్, ఒకేషనల్ విద్యార్థుల 1371 మంది పాల్గొవలసి ఉండగా 96%హాజరు తో 1343 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారన్నారు. ఈ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వం రోలుగుంట కళాశాల,కెజిభివి రోలుగుంట, కెజిబివి గర్నికం, ఏపి మోడల్ స్కూల్ మరుపాక నుండి హాజరయ్యారు. పరీక్ష సమయాల్లో ఎటువంటి అవంచ సంఘటనలు జరగకుండా తగు ఏర్పాటులు తీసుకోవటం జరిగిందన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 1తేది నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులు ప్రారంభం అవుతున్నాయని అందుచేత కళాశాల నందు తగిన అన్ని ఏర్పాట్లు తో నూతన విద్య సంవత్సరం ప్రారంభం కానునట్టు కొత్తకోట జూనియర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ పి. సాయి కుమార్ తెలిపారు. అదే విధంగా ఈ నెల జూన్15 తారీకు వరకు తొలి విడత అడ్మిషన్లు కొనసాగిస్తామని తెలిపారు.


### అనూప్ కాలేజీలో జాయిన్ అవ్వండి - ఆదాయాన్ని సంపాదించుకోండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉద్యోగం.. ఉపాధి లేదా.. ఇప్పటికే ఉన్న ఆదాయం పెంచుకునేందుకు కృషి చేయాలని అనుకుంటున్నా రా అయితే ఈ అవకాశం మీ కోసం మే మీ ఊరిలో ఉంటూ. మీ పని చేసుకుంటూ.. మన కాలేజీ కి విద్యార్థుల ను జాయిన్ చెయ్యండి.. కమీషన్ రూపంలో కొంత ఆదాయం పొందడీ.. మన ANOOP COLLEGE ADDATEEGALA లో.. ఓపెన్ 10.. ఓపెన్ inter.. డిస్టెన్స్ డిగ్రీ PG.. రెగ్యులర్ డిగ్రీ.. రెగ్యులర్ ఇంటర్.. ఉన్నాయి. మీరు కేవలం ఎక్కడ చదువు కోవాలి అనే వారికి.. ఏమీ చదువు కోవాలి అనే వారికి సలహాలు సూచనలు ఇవ్వడం.. మన Anoop collegeలో జాయిన్ చెయ్యండి అంతే ఈ పని మీకు ఆదాయాన్నిస్తున్నందీ.. ఆలోచన చేయండి. ఒకరిని చదివించలేము కానీ సహాయం చెయ్యి వచ్చు కదా.. ANOOP COLLEGE ADDATEE-GALA 9441462697 7382431697.


## తాగు నీటికి అంతరాయం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి పైరిధిలో దిగువ తెలుపబడిన జోన్ల పరిధిలోని పలు ప్రాంతాలలో తాగు నీటి కి అంతరాయం కలుగునని జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్ వేణుగోపాల్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా పేర్కొన్నారు. జివిఎంసి లోని టిఎస్ఆర్ ప్రాంగణంలో గల స్టోరేజ్ రిజర్వాయర్లను శుభ్రపరచుట నిమిత్తం తేది. 03-06-2023న శనివారం ఉదయం 10.00 గంటల నుండి తేది. 04-06-2023న శనివారం మధ్యాహ్నం 1.00 గంట వరకు నీటి సరఫరాకు అంతరాయం కలుగునని, తేది. 04-06-2023న మధ్యాహ్నం 1.00 గంట నుండి తాగునీటి సరఫరా జరుగునని తెలిపారు.

జోన్-2 పరిధిలోని 9, 10, 11వ వార్డులలోని మధురవాడ, పిఎం పాలెం, ఆరిలోవ సెక్టార్ 1 నుండి 12 వరకు, చినగదిలి, పెదగదిలి, విశాలాక్షి నగర్, రవీంద్ర నగర్, బాలాజీ నగర్, ఆదర్శనగర్, ఎస్ ఐ జి నగర్, సుందర్ నగర్, విశాలాక్షి నగర్, డ్రైవర్స్ కాలనీ ఏరియాలు,

జోన్-3 పరిధిలోని 12 నుండి 27 వార్డులలోని చిన్నవాల్తేర్, పెద్దవాల్తేర్, పాండురంగాపురం, రేశవానిపాలెం, పిఠాపురం కాలనీ, పీతలవానిపాలెం, శివాజీ పాలెం, మద్దెలపాలెం, చైతన్య నగర్, వినాయక నగర్, మంగాపురం కాలనీ, జాలారిపేట, ఆదర్శనగర్, వాసవానిపాలెం, ఎంవిపి సెక్టార్ 1 నుండి 12 వరకు, సీతంపేట ఏరియా, అక్కయ్యపాలెం ఏరియా, లలితనగర్, శ్రీనివాస్ నగర్, ఎన్జిఓఎస్ కాలనీ, చిన్నూరు, శ్రీనివాస్ నగర్, నందగిరి నగర్, నరసింహ నగర్, గణేష్ నగర్, నక్కవానిపాలెం, క్రాంతి నగర్, గాంధీనగర్, సింహాద్రిపురం, లక్ష్మీ నరసింహ నగర్, ఓల్డ్ వెంకోజి పాలెం, దుర్గా నగర్ ఏరియాలు,

జోన్-4 పరిధిలోని 28 నుండి 39 వార్డులలోని వేలంపేట, టౌన్ మెయిన్ రోడ్, రంగిరీజు వీధి డౌన్, మ%శీ%తావారి వీధి, సున్నపు వీధి, రెల్లి వీధి, జబ్బర్ తోట, చిలకపేట, అల్లిపురం ప్రధాన రహదారి, నేరెళ్ల కోనేరు రోడ్డు, అమ్మవారి వీధి, కుమ్మర వీధి, కొబ్బరి తోట, నేతాజీ నగర్, అంబేద్కర్ కాలనీ, జండా చెట్టు డౌన్, కలెక్టర్ ఆఫీస్ రోడ్డు, దండు బజార్, జాలారిపేట, సాలిపేట, కేజీహెచ్, డాబా గార్డెన్ ప్రధాన రహదారి, జగదాంబ జంక్షన్ రోడ్డు, నీలమ్మ వీధి ఏరియాలు,

జోన్-5 పరిధిలోని 41 నుండి 44 వార్డులలోని రైల్వే న్యూ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జ్ఞానాపురం, బాబు కాలనీ, సిరుల వీధి, సెభాష్టియన్ కాలనీ, జెఎన్ఎన్యుఆర్ఎం కాలనీ, సుబ్బలక్ష్మి నగర్, మ%శీ%తా వారి వీధి, తాటిచెట్ల పాలెం పోర్టు, పోస్టాఫీసు ఏరియా, అబిద్ నగర్, గొల్లల పాలెం, శ్రీనివాస నగర్, నందగిరి నగర్, చెక్కుడురాయి బిల్డింగ్, దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం, చాకలిపేట, టిఎస్ఎన్ కాలనీ ప్రాంతాలలో తాగునీరు నిలిపివేయడం జరుగుతుందని కావున జివిఎంసి కమిషనర్ తరపున, మంచినీటి విభాగం తరపున ప్రజలకు కలుగు అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు. అత్యవసరమైన ప్రదేశాలలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయబడుతుందని పర్యవేక్షక ఇంజినీర్ తెలిపారు.

# పవన్ ప్లాన్ పై హైకమాండ్ దే నిర్ణయం



పవన్ కళ్యాణ్ పొత్తుల మీద బీజేపీ అధిష్టానంతో చర్చలు జరిపారని సుజనా చౌదరి వెల్లడించారు. బీజేపీ, జనసేన పొత్తుతోనే ముందుకు సాగుతున్నాయన్నారు. తమ అధిష్టానం ఏం చెబితే అలాగే నడుస్తామన్నారు. బీజేపీ రాష్ట్రంలో ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వెనుకబడిన ఈశాన్య రాష్ట్రాలతో పోలిస్తే ఏపీకి కేంద్రం ఎక్కువ సాయం చేసిందని సుజనా తెలిపారు. ఈ విషయం లో చర్చకు ఎవరొచ్చినా సిద్ధమన్నారు. రాష్ట్రంలో రాజకీయంగా బీజేపీ లబ్ది పొందలేక పోయింది కానీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం సాయం చేస్తూనే ఉందన్నారు.

మోడీ తొమ్మిదేళ్ల పాలన పై ఏపీలో యాభై లక్షల కర పత్రాల పంపిణీకి బీజేపీ శ్రీకారం చుట్టింది. వీటిని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, కేంద్ర మాజీమంత్రి సుజనా చౌదరి విజయవాడలో అవిష్కరించారు. స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ లేని విధంగా మోడీ అభివృద్ధి చేశారని సుజనా చౌదరి తెలిపారు. తొమ్మిదేళ్ల లో నవభారత్ అవిష్కృతమైందన్నారు. ఈ విషయం మోర్గాన్ అనే పెద్ద సంస్థలే చెబుతున్నాయన్నారు.

పేద, ధనిక మధ్య భారీ వ్యత్యాసం ఉండేదని, పేదలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి జీవన ప్రమాణాలు పెంచారని ప్రశంసించారు. భారతదేశం నుంచే ఇతర దేశాలకు కోవిడ్ వ్యాక్సీన్ సరఫరా చేశామని సుజనా తెలిపారు. జనాభా లో చైనాను మన దేశం మించి పోయిందని, అయినా కోవిడ్ సమయంలో ప్రాణ నష్టం చాలా వరకు నివారించారన్నారు.

ఏపీలో విభజన చట్టం లో ఉన్న అనేక అంశాలను మోడీ అమలు చేశారని సుజనా తెలిపారు. మోడీ పాలనలో ఎపి కి విద్యా సంస్థలు, ఎయిమ్స్, జాతీయ రహదారులు నిర్మాణం జరిగిందన్నారు. ఏపీ ప్రభుత్వం అసమర్థత వల్ల పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. ప్రాజెక్టు ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు కూడా కేటాయించలేదన్నారు. పోలవరం ప్రాజెక్టు ను పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.

గత, ప్రస్తుత ప్రభుత్వాల వల్ల పోలవరం ఆలస్యం అయ్యిందని సుజనా ఆరోపించారు. రాజధాని అమరావతి ని అభివృద్ధి చేయకుండా జగన్ నాశనం చేశారని విమర్శించారు. మోడీ నిధులు ఇచ్చినా మూడు రాజధానులు పేరుతో రాష్ట్ర అభివృద్ధి ని ఆపేశారన్నారు. వెనుకబడిన ప్రాంతాలకు కూడా విడతల వారీగా కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు.

మోడీ పాలన పై ప్రపంచ దేశాలు సైతం చర్చ చేసుకుంటున్నారన్నారు. ఎక్కడకి వెళ్లినా మోడీ ధైర్యం గా మన దేశం గొప్పతనం గురించి చాటి చెబుతున్నారని సుజనా తెలిపారు. ఏపీకూడా మోడీ నాయకత్వంలో అభివృద్ధి చెందాలని సుజనా అకాంక్షించారు.దేశంలో మొదటి ఐదు స్థానాల్లో ఏపీ ఉంటుందని, మోడీ సారధ్యంలో భారత దేశానికి అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి వచ్చిందన్నారు. నిబంధనల ప్రకారం లేని మెడికల్ కళాశాలలను రద్దు చేస్తామని సుజనా తెలిపారు.

## ఆర్చరీ పోటీలలో పిఠాపురం భాష్యం స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 12వ మినీ ఒలంపియాడ్ ఆర్చరీ పోటీలు అండర్ 14 విభాగంలో కాకినాడ నగరంలో డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్లో నిర్వహించారు.

ఈ పోటీలలో పిఠాపురం భాష్యం పాఠశాలకు చెందిన 7th IIT విద్యార్థిని చిరంజీవి పెన్మత్స కీర్తన కు రజిత పథకము మరియు నాలుగవ తరగతి విద్యార్థిని చిరంజీవి పి.వైష్ణవి కి స్వర్ణ పథకము సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోల్పర్తి వేణు గారు తెలియజేశారు.

పథకాలు గెలుపొందిన విద్యార్థినులను మరియు కోచ్ లక్ష్మణరావు గారిని పాఠశాల ప్రాంగణంలో అభినందించారు.

విద్యార్థినులను విద్యాసంస్థల చైర్మన్ శ్రీ భాష్యం రామకృష్ణ మరియు జోనల్ ఇన్చార్జ్ శ్రీ వల్లూరు గోవిందరాజు అభినందించారు.

పిఠాపురం లాంటి చిన్న పట్టణంలో ఆర్చరీ విభాగంలో శిక్షణ ఇస్తున్న కోచ్ లక్ష్మణరావు గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలుపర్తి వేణు ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మరియు శిక్షకులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ట



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం లో కొలువైన శ్రీ కామాక్షి దేవి ఆలయంలో గురువారం శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీసుబ్రమణ్య స్వామి విగ్రహ దాతలు పొన్నాడ సుందరయ్య (చిట్టి). కుమారులు వెంకట సత్య నర్సింహచారి, బ్రహ్మజీ కుటుంబ సభ్యులు విగ్రహ ప్రతిష్ట చేశారు. ఉదయం వేద పారాయణము పంచగవ్య ప్రాసన, ప్రతిష్ట సంకల్పం, గర్తన్యాసము, పూర్ణ హుతి, ఆలయ మండపంలో శాంతి కల్యాణం నిర్వహించారు, భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాజీ మంత్రి దాడివీరభద్ర రావు, పార్లమెంట్ సభ్యురాలు బిశెట్టి వెంకట సత్యవతి విష్ణుమూర్తి దంపతులు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు పాల్గొని కామాక్షి దేవికి పూజలు సమర్పించారు, అర్చ కులు వీరికి అమ్మవారి ఆశీస్సులు అంద జేశారు, వీరికి ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని వైసిపి పార్లమెంట్ పార్టీ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు, 8వ వార్డు ఇన్చార్జ్ కొణతాల భాస్కరరావు, పట్టణం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజిబాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు ,కోశాధికారి పొన్నాడ వెంకట సత్య నరసింహచారి (పెదబాబు), పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా శ్రీ శ్రీ దుర్గ మాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో శ్రీశ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వ హించారు. తెల్లవారుజాము 5 గటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వైకాపా రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు అమ్మవారి దర్శనం చేసుకుని అనంతరం ఆలయ వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన ప్రారంభించారు. సుమారు 3వేల మంది భక్తులు ఈ అన్న సమా రాధనలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో ఉప సర్పంచ్ బండారు రామా రావు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, ఆలయ నిర్వహకులు పైల పోతునాయుడు, పెద్ద చెరువు ఆయు కట్టుల దారుల సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్, వైకాపా సీనియర్ నాయకుడు పైల టివి అప్పారావు, పైలా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం సూర్యనారాయణ మూర్తి ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని రాజుపాలెం గ్రామంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం లో శ్రీ మహాలక్ష్మి సమేత వైకుంఠ నారాయణ విగ్రహ అవిష్కరణ , శ్రీ వెంకటేశ్వర లక్ష్మీనారాయణ సమేత ధ్వజస్తంభ ప్రతిష్టాపన సందర్భంగా గురువారం ఆలయ ప్రధాన అర్చకులు దొడ్డిపట్ల కళ్యాణ్ కుమార్ ఆచారి పర్యవేక్షణలో ఆరాధన యాగశాల పూజ శోభాయాత్ర, అంకురార్పణ, అగ్ని ప్రస్థాపన, ఉత్సవవిగ్రహాలను మేళ తాళాలతో భక్తి సంకీర్తనలతో ఊరేగింపు ఘనంగా జరిగింది. పసిడి కలశానికి జలాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో. దేవస్థానం కమిటీ కార్యదర్శి గొల్లవిల్లి రామకోటేశ్వరరావు(నేవి) కోశాధికారి గొల్లవిల్లి రామకృష్ణ ప్రసాద్ (బుజ్జి), గొల్లబిల్లి నర్సింగరావు, రమణ (ఆర్ఇసిఎస్) గొల్లవిల్లి రామకోటి (పిఎస్), జిరవికుమార్, వి బాబురావు, జి చిరంజీవి, జి నాగేశ్వరరావు, ఎస్ నూకరాజు, జి వాసు, జి తెల్ల ఎం సూరిబాబు కే బంగారమ్మ, జి నాగేశ్వరరావు,దేవస్థానం కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ శరీరంపై ఎలాంటి గాయాల్లేవు

### వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ



హయత్‌నగర్: సంచలనం రేకెత్తించిన ఉపాధ్యాయురాలు (45), రాజేష్ (25) మృతికి సంబంధించి రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వివరాలు వెల్లడించారు. వీరిద్దరూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని స్పష్టం చేశారు. రాజేష్ పోస్టు మార్టం నివేదికలో ఎలాంటి గాయాలు లేవని తేలిందని చెప్పారు. ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయంపై ఆధారాలు సేకరిస్తున్నామన్నారు.

టీచర్ కుమారుడికి రాజేష్ విషయం తెలిసిందిని దర్యాప్తులో తేలిందని డీఎస్ చౌహాన్ వివరించారు. అతడు ఓసారి రాజేష్ పైన దాడి కూడా చేశాడని చెప్పారు. రాజేష్ ప్రతి రోజు ఉపాధ్యాయురాలు ఇంటి చుట్టూ తిరిగేవాడని దర్యాప్తులో వెల్లడి అయ్యిందన్నారు. టీచర్ మొదటిగా పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిందని తెలిపారు. తన తల్లి ఆస్పత్రిలో చికిత్స పొందుతోందని ఆమె కుమారుడు రాజేష్‌కి చెప్పాడని వివరించారు. తాము కలిసి బతకలేమని, ఒకరినొకరు విడిచి ఉండలేమనీ భావించిన వారిద్దరూ.. కలిసే చనిపోవాలని అంతకుముందే నిర్ణయించుకున్నారని స్పష్టం చేశారు. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు చేస్తున్నామని సీపీ తెలిపారు.

## దేవాలయ అభివృద్ధికి రెండు లక్షల 50 వేలు విరాళం అందజేసిన ఎంవిఆర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం తురకలపూడి గ్రామంలో గల సీతారామాలయం పునర్నిర్మాణం కొరకు రెండు లక్షల 50 వేల రూపాయల చెక్కును ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గ్రామ ప్రజలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలకు ఇటువంటి ఆధ్యాత్మిక,సేవ కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని ఇటువంటి సేవ కార్యక్రమాలు చేయడంలో నిజమైన ఆనందం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాలి శ్రీను, , చెక్కల శ్రీను,, తురకలపూడి నాయుడు ,ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ దుర్గమ్మ అమ్మ వారి వార్షికోత్సవ ఏర్పాట్లు పూర్తి




**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లిమండలం మనబాల వాని పాలెం గ్రామంలో దుర్గమ్మ పండగ శుక్రవారం రాత్రి కి జాతర డీ ప్రోగ్రాం తప్పెటగుళ్ళు మొదలగు సాంస్కృతిక కార్యక్రమం లు జరుగుతాయని శనివారం ఉదయం కుంకుమ పూజలు ప్రసాద వితరణ అన్నసమారాధన ఏర్పాట్లు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా కబాడీ పోటీలను నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి యువకులు కబ్బాడి ఆటలు ఆడారు క్రీడాకారులు కు భోజనాలు మంచి నీరు సదుపాయాలు కమిటీ సభ్యులు కల్పించి క్రీడాకారు లను ఉత్తేజాపరిచి ఎంపేయర్ గ పీడీ కుందూరు రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ గురువారం భారీ గా అమ్మవారు ఊరేగింపు జరిగింది. ఈ ఉత్సవ కమిటీ సభ్యులు మనభాల తాతారావు, ఇతర కమిటీ సభ్యులు గొర్ల శ్రీనివాస్ కొర్ర రమణ జి సత్తిబాబు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సాహస నటుడి గా పేరుపొందిన సూపర్ స్టార్ కృష్ణ జయంతి వేడుకలు అనకాపల్లి కృష్ణ-మహేష్ బాబు అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. అనకాపల్లి రాజా థియేటర్ లో సీనియర్ కృష్ణ అభిమాని అల్ల మాధవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేదలకు దుప్పట్లు, బిర్యానీ పొట్లాలు పంపిణీ చేశారు. పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమానులకి పంచిపెట్టారు. కార్యక్రమంలో సీనియర్ కృష్ణ అభిమానులు రజనీకాంత్, దొడ్డిబాబు, బొచ్చుశ్రీను, కాండ్రేగుల శ్రీను ,ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు పి.చందు,,థియేటర్ మేనేజర్ ప్రభాకర్,పీలా రాజేష్,మహేష్ ఫాన్స్ సాయి, మణికుమార్, యూసఫ్, సాయి, నాని, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో దారుణంగా రహదారులు

## తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టిన వైనం



**అనంతపురం:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత రెండేళ్లలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. వరదతో చాలాప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయి. పలు గ్రామీణ రోడ్లు రూపు కోల్పోయాయి. వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. కొన్ని చోట్ల భారీ గుంతలు పడి ప్రయాణం నరకప్రాయంగా మారింది. పలుచోట్ల తారు కొట్టుకుపోయి మట్టి దారుల్లా దర్శనమిస్తున్నాయి. గతేడాది దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మతు చేసి అధికారులు చేతులు దులుపేసుకున్నారు. కొన్నిచోట్ల ఎర్రమట్టి పోసి మమ అనిపించారు. కల్వర్టుల స్థానంలో ఇసుక బస్తాలు పేర్చి రాకపోకలు పునరుద్ధరించారు. భారీ వర్షాలు కురిస్తే వరదకు తాత్కాలిక మరమ్మతులు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. రాకపోకలకు సాగించాలంటే గగనంగా మారుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి దుస్థితి నెలకొన్నా ప్రభుత్వం తగిన రీతిలో స్పందించడం లేదు.

ఏటా రోడ్ల నిర్వహణకుగాను కిలోమీటరుకు రూ.20 వేలు చొప్పున గ్రాంటు విడుదల చేయాల్సి ఉంటుంది. ఈ ఏడాది విడుదల కాలేదు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రహదారులపై ప్రజలు విన్నవిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని రోడ్లు నిర్మాణంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో గుత్తేదారులు మధ్యలోనే నిలిపివేశారు. చాలా చోట్ల కంకర వేసి వదిలేశారు. గతేడాది మరమ్మతులకు రూ.50 కోట్లు మంజూరు అయినట్లు అధికారులు చెబుతున్నారు. మరో రూ.55 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొంటున్నారు.

**గుంతకల్లు వెళ్లాలంటే గగనమే**

బొమ్మనహాళ్ మండలం కల్లుదేవనహళ్లి వద్ద గతేడాది వేదవతి ఉధృతికి రహదారి కొట్టుకుపోయింది. మరమ్మతులకు రూ.1.20 కోట్లు మంజూరైనా తాత్కాలిక రోడ్డు నిర్మించి అధికారులు చేతులు దులుపేసుకున్నారు. బొమ్మనహాళ్ నుంచి గోవిందవాడ, దర్గాహొన్నూరు, పాల్తూరుతోపాటు విడపనకల్లు, ఉరవకొండ మీదుగా గుంతకల్లు వెళ్లేందుకు ఇదే ప్రధాన రహదారి. ఈ రోడ్డు కొట్టుకుపోయినప్పుడు సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తాత్కాలిక మరమ్మతులు చేయడంతో మళ్లీ వరద వస్తే కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.

**బస్సులు నిలిపేశారు**

పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు నుంచి కొండుపల్లి, భీమునిపల్లి, రావులుడికి వెళ్లే మార్గం గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఒకప్పుడు గుత్తి డిపో నుంచి క్రిష్టిపాడు మీదుగా ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపేవారు. రహదారులు అధ్వానంగా మారడంతో బస్సు సర్వీసులు రద్దు చేశారు. దీంతో ఇక్కడి ప్రజలు అత్యవసర పరిస్థితులతోపాటు, ఇతర పనులకు పట్టణాలకు వెళ్లడానికి అవస్థలు పడుతున్నారు.

**గుట్టను చదును చేసినా..**

ముదిగుబ్బ మండలం గుట్టకిందపల్లి వెళ్లేందుకు మట్టి రోడ్డే దిక్కుగా మారింది. మల్లేపల్లి నుంచి అప్రోచ్ రోడ్డు నిర్మించడానికి గతంలో గుట్టను చదును చేశారు. రహదారి నిర్మించకుండా వదిలేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి తాగునీరు సరఫరా చేసే ట్యాంకర్లు రావడానికి వీలు లేకుండా పోయింది. దీంతో దిచక్రవాహనాల్లో తాగునీరు తెచ్చుకుంటున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

**మూడు కిలోమీటర్లు..అరగంటకు పైగా ప్రయాణం**

గాండ్లపెంట మండలం కటారుపల్లి క్రాస్ నుంచి బూరుగుపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాలకు వెళ్లే రహదారి గుంతలమయమైంది. గుంతల కారణంగా మూడు కిలోమీటర్లు ప్రయాణించడానికి అరగంట పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. నిత్యం ప్రయాణం చేసే బూరుగుపల్లి, అబ్బావాండ్లపల్లి, కనుమలోల్లపల్లి, ఆర్నాన్‌పల్లి గ్రామాల ప్రజలు నరకయాతన పడుతున్నారు.

**సీఎంకు చెప్పినా..**

తాడిమర్రి మండలం మాల్యవంతం నుంచి పార్నపల్లి వరకు రహదారి గోతులమయంగా మారింది. వైఎస్ఆర్ జిల్లా పులివెందులకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటారు. నాలుగేళ్లలో మరమ్మతులకు రూ.3 కోట్లు ఖర్చు చేసినా రోడ్డు బాగుపడలేదు. ఏటా గోతుల పూడ్చటం.. వర్షాలకు మళ్లీ కొట్టుకుపోవడం జరుగుతోంది. నాసిరకం పనుల కారణంగా ప్రజాధనం వృథా అవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాది డిసెంబరు 7న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనంత పర్యటనకు వచ్చిన సందర్భంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి... రహదారి పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటివరకు ఎలాంటి కదలిక లేదు. దాడితోటకు వెళ్లే దారి తారు కొట్టుకుపోయి మట్టి రోడ్డును తలపిస్తోంది. రూ.4 కోట్లతో ప్రతిపాదనలు పంపగా అనుమతి రాలేదని అధికారులు చెబుతున్నారు.

# బావిలో పడిపోయిన వృద్ధుడు కాపాడిన ఫైర్ సిబ్బంది



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలం కేంద్రం లో ఈరోజు ఉదయం 10:30నిముషాలు ప్రాంతం లో సంతోషి మాత ఆలయం వద్ద తలయారీ శేషుబాబు (65) అనే వృద్ధుడు నీళ్ల కోసం భావి వద్దకు వెళ్లి ఆకస్మాత్తుగా కాలు జారీ భావిలో పడిపోవటం జరిగింది. ఆయన వెంటనే కేకలు వేయడం తో స్థానికులు ఫైర్ సిబ్బంది కీ సమాచారం ఇవ్వడం తో హుటాహుటిన ఫైర్ సిబ్బంది సంఘటన స్థలం కీ చేరుకొని తలారి శేషుబాబు ని క్షేమంగా బావి నుండి బయట తీశారు.ఈ కార్యక్రమం లో ఫైర్ సిబ్బంది ఎస్ఎఫ్ఒ పిఏ స్వామి, ఐసిఎల్ఎఫ్ గంగరాజు, డిఓపి శివాయనాయుడు, సిబ్బంది కె.విజయ్ కుమార్ ఎస్.అర్జున్, నాగేశ్వరావు, కె.సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు వృద్ధుడు ని క్షేమం గా భావి నుండి కాపాడినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కారు

## ముగ్గురు తెలంగాణ వాసుల మృతి



**శ్రీకాళహస్తి:** తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి- శ్రీకాళహస్తి ప్రధాన రహదారిలో ఏర్పేడు మండలం మేర్లపాక చెరువు వద్ద ఆర్టీసీ బస్సును కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా దంపతులు మృతిచెందగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను తిరుపతిలోని రుయా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది.

మృతులను తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లె వాసులుగా గుర్తించారు. వీరంతా తిరుమలకు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలంలో ఏర్పేడు సీఐ శ్రీహరి, సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

# ప్రభుత్వ అండతో రైతుల్లో ధైర్యం : బొత్స




**విజయనగరం:** రైతులు పండించే పంటలకు మద్ధతు ధర ప్రకటించడమే కాకుండా మద్ధతు ధరకు కొనుగోలు చేస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలవడంతో రాష్ట్రంలోని రైతుల్లో ధైర్యం ఏర్పడిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. రాష్ట్రంలో రైతులకు ఏ ఇబ్బంది వచ్చినా అది ప్రభుత్వ బాధ్యతగా భావించి వాటిని పరిష్కరిస్తుందన్నారు. రైతులతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తున్నది తమ ప్రభుత్వ హయాంలోనే అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. వైఎస్సార్ రైతుభరోసా - పి.ఎం.కిసాన్ కింద వరుసగా ఐదో ఏడాది తొలివిడతగా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని బ్యాంకు ఖాతాల్లో జమచేసే జిల్లాస్థాయి కార్యక్రమం గురువారం బొబ్బిలి మండలపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాలోని 2.58 లక్షల మంది రైతులకు రూ.193.47 కోట్ల సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక అయిన రైతుకు వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి రైతుభరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. బొబ్బిలి ప్రాంతంలో చెరకు రైతుల సమస్యలను పరిష్కరించి వారికి చక్కెర కర్మాగారం ద్వారా రావలసిన బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. చెరకు రైతుల సమస్యలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తామని మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు.

జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజనులో రైతులకు అవసరమైన పెట్టుబడి సహాయం అందించే లక్ష్యంతో ప్రభుత్వం రైతుభరోసా సహాయం అందిస్తున్నదని చెప్పారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే డైరీ వంటి రంగాల్లో రైతులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇటీవల మొక్కజొన్న మద్ధతుధర పొందడంలో సమస్యలు వస్తే ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా 5 వేల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసి ఆదుకొందని చెప్పారు.

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల ద్వారా ఆయకట్టు చివరిలో వున్న ఎకరానికి కూడా సాగునీరు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిల్లాలో 6.50 లక్షల టన్నుల ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేశామని చెప్పారు.

శాసనసభ్యులు ఎస్.వి.చినప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అర్హతే ప్రాతిపదికగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తోందని, అవినీతి లేని పరిపాలనకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోని ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

ఈ సందర్భంగా జిల్లాలో రైతులకు ఖరీఫ్ సీజనుకు విత్తనాల పంపిణీని మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న రైతులకు విడుదల చేసిన ఇన్‌పుట్ సబ్సిడీని కూడా మంత్రి చెక్కు రూపంలో అందించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మునిసిపల్ చైర్మన్ ఇంటి గోపాలరావు, వ్యవసాయ శాఖ జె.డి. వి.టి.రామారావు, ఆర్.డి.ఓ. శేషశైలజ, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు గేదెల వెంకటేశ్వరరావు, ఇంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అండ, ఎందరికో భరోసా : బూడి



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** మండలంలోని వీరవల్లి అగ్రహారం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు.

**జల్ జీవన్ మిషన్:** గ్రామంలోని ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు అందజేయడంలో భాగంగా 1.44 కోట్ల రూపాయలతో నిర్మాణ పనులు తదితరులు పూర్తి చేయనున్నట్లు మంత్రి వెల్లడి చేశారు.

**జగనన్న ఇల్లు:** గ్రామంలో 188 మంది లబ్ధిదారులకు జగనన్న గృహాలు మంజూరు కాగా అందులోభాగంగా 84 ఇళ్లు నిర్మాణ దశలో ఉండగా 36 ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశామని మంత్రి తెలిపారు.

**అంగన్వాడీ పరిశీలన:** అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టిక ఆహారంపై ఆరా తీశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ఏర్పాటు చేసిన శ్రీమంతాలలో పాల్గొని వారిని ఆశీర్వదించారు.

**గడప గడపకు:** గడప గడపకు మంత్రికి ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. గ్రామం మొత్తం పర్యటించిన మంత్రి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అవ్వ తాత లను పలకరించి ఒకటో తారీఖు కావడంతో అందుకున్న పించను పై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేశామని, ఆధునీకరణ పనులు త్వరితగతిన చేపట్టాలని గ్రామ ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచనలు చేశారు. గ్రామంలో అపాయకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, వైరలను సరైన రీతులో ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచన చేశారు.

గ్రామానికి చెందిన పడాల సత్యరావు గత కొంత కాలంగా కిడ్నీ సంబందిత అనారోగ్యం తో చికిత్స పొందుకుంటున్నారు సదరు వైద్య ఖర్చులు (డయాలసిస్) నిమిత్తం ధరఖాస్తు చేయగా తనకు మంజూరు 10,000/- నగదును మంత్రి అందజేశారు.

భారత రత్న బి.అర్.అంబేద్కర్, దివంగత నేత రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం వందల గృహాలు సందర్శించి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల బుక్లెట్లు అందజేశారు.

సమస్యల చేధనలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, అధికారులు నిరంతరం స్పృహ కలిగి పనిచేయాలని అదేశించారు. ఎటువంటి తోడు లేని పలువురికి ఆర్థిక సహాయం చేశారు.

కార్యక్రమంలో మండల జడ్పిటిసి, ఎంపీపీ, ఎమ్మార్వో, ఎంపిడిఓ, పలువురు మండల గ్రామ స్థాయి ప్రజాప్రతినిధుల, అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుగుదేశం మినీ మేనిఫెస్టో పై ప్రజల్లో విశేష స్పందన : పల్లా



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మహానాడు లో చంద్రబాబు ప్రకటించిన మినీ మహానాడుతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రాష్ట్రంలో అన్నీ వర్గాలు ప్రజల నుంచి హర్షతిరేకలు వ్యక్తం అవుతున్నాయని గాజువాక మాజీ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు, ఈ రోజు గాజువాక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహానాడు హాజరై విజయవంతం చేసిన గాజువాక నియోజకవర్గ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, బొండ జగన్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయ్, జిల్లా కార్యదర్శి గంతకోరు అప్పారావు,జిల్లా యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పేంటీ రాజు నియోజకవర్గ యువత అధ్యక్షుడు బలగ. బాలు నాయుడు, యువత నాయకులు అప్పలరాజు, రమేష్ , చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌ని కించపరిచే పోస్టర్స్ తక్షణమే తొలగించాలని ధర్నా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ని కించపరిచే విధంగా వైసీపీ ఏర్పాటు చేసిన పోస్టర్లను తక్షణమే తొలగించాలని అనకాపల్లి జీవీఎంసీ కార్యాలయం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. అనకాపల్లి జెడ్ సీని 31 తేదీన కలిసి విన్నవించినప్పటికి పోస్టర్లుతొలగించని కారణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి వ్యతిరేకంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి జనసేన కార్యకర్తలు నాయకులు ఆందోళన చేపట్టారు.

జీవీఎంసీ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులులా కాకుండా వైసీపీ కార్యకర్తలలా వ్యవహారిస్తున్నారు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు, పోస్టర్స్ తక్షణం తొలగించాలని " సీఎం డౌన్ డౌన్- అంటూ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే విధంగా వైసీపీ ఏర్పాటు చేసిన పోస్టర్స్ కి ప్రభుత్వ అధికారులు కొమ్ము కాయడం ఏంటి అని ప్రశ్నించారు జోనల్ కమిషనర్ బయటకి రావాలని నినాదాలు చేశారు. అనకాపల్లి పట్టణ పోలీసులు ధర్నా కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కొద్దీ సేపు పోలీసులకు జనసేన నేతలకు మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. ధర్నా విరమించమని పోలీసులు చెప్పడంతో అందుకు ససేమిరా అని జననేతలు అనడంతోజనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. దూలం గోపి, మళ్ల శ్రీను, తాడి రామకృష్ణ, బర్నికాన రాము, అప్పికొండ గణేష్, గంగుపాం జగదీష్, కోన దుర్గ, కాంద్రేగుల ప్రసాద్, వీరామహిళా సీత,లోకేష్, గణేష్ వర్మ తదితరులు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు

